

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 19, జూన్ 2026 16 పేజీలు



కరుణించని వరుణుడు... శాంతించని భానుడు...

- ఆకాశంవైపు అన్నదాత చూపు
- పోయినేడాది ఈపాటికే 60 మి.మీ. వర్షపాతం
- ఈసారి జాడలేని వానలు
- భూమిలోనే విత్తనాలు ఎండి పోయే ప్రమాదం

వానలు రాలే ఎండలు పోలే

రుతుపవనాలు వచ్చినా పలకరించని తొలకరి..
మండే ఎండలు, ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలు

ప్రభాతవార్త కోనరావుపేట వరుడు కరుణించడం లేదు భానుడు తగ్గడం లేదు ఋతు పవనాల జాడే లేదు. రోహిణి కార్తె ముగిసి మృగశిర ప్రారంభమై పది రోజులు దాటుతున్నా తొలకరి జల్లు పలకరించకపోవడంతో మండే ఎండలతో జనం ఉక్కిరి బిక్కిరవుతున్నారు. వరుణుడు కరుణించక బాణుడు శాంతించక అంతకంతకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు ఉక్కిరిబిక్కి అవుతున్నారు. పాఠశాలలు పునఃప్రారంభమైనప్పటికీ మండే ఎండలకు భయపడి తల్లిదండ్రులు విద్యార్థులను బడికి పంపాలంటే అలోచించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

2 లో



2లో

పర్యావరణ పరిరక్షణ కోసం కలిసికట్టుగా కృషి చేద్దాం..
రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణ కోసం కలిసికట్టుగా కృషి చేద్దామని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండలం, తుమ్మెనాల గ్రామంలో గురువారం నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి మొక్కలు నాటారు.



కేటీఆర్ వీకెండ్ ఎమ్మెల్యే..

సిరిసిల్లలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ఫైర్!
సిరిసిల్లలో టిఆర్ఎస్ జండా ఎగిరే వరకు వస్తూనే ఉంటా
నేరళ్ళ బాధితులకు అండగా ఉంటా.....

2 లో

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త నియోజకవర్గ సమస్యలను గాలికొదిలేసి, కేవలం వారంతాల్లో మాత్రమే వచ్చి పోయే వీకెండ్ ఎమ్మెల్యేగా కేటీఆర్ వ్యవహరిస్తున్నారని తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సిరిసిల్లలో గురువారం రాత్రి నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఇద్దరూ ప్రజా సమస్యలను పట్టించుకోవడంలో ఘోరంగా వైఫల్యం చెందారని ధ్వజమెత్తారు.



నకిలీ స్టాంపుల గుట్టు రట్టయ్యేనా..!

చందుర్తి అడ్డాగా తయారు చేస్తున్న ముఠా

నకిలీ పత్రాల తయారీతో వెలుగులోకి వచ్చిన వైనం

మీన మీసాలు లెక్కిస్తున్న అధికారులు

చందుర్తి /ప్రభాతవార్త చందుర్తి మండలంలో విచ్చలవిడిగా నకిలీ రబ్బర్ స్టాంపుల తయారీ కొనసాగుతుంది, వేములవాడ కేంద్రంగా అధికారుల నకిలీ ముద్రలు తయారుచేసి మండలం లో పలు గ్రామాల్లో నకిలీ సర్టిఫికెట్లు తయారు చేసి లక్షలు గడిస్తున్నారు, మండలంలో నర్సింగాపూర్, జోగాపూర్, సనుగుల గ్రామాలలో ముగ్గురి పంచాయతీ కార్యదర్శుల పేర్ల మీద నకిలీ స్టాంపులు(ముద్రలు తయారుచేసి) ఏకంగా ఆస్తి మార్పిడి చేస్తూ లక్షల రూపాయలు సూత్రధారులు సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు తూతూ మంత్రంగా కేసులు నమోదు చేసి చేతులు దులువుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. 2లో

కరుణించని వరుణుడు...

శాంతించని భానుడు...

రుతుపవనాలు వచ్చినా పలకరించని తొలకరి..

మండే ఎండలు, ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలు



ప్రభాతవార్త కోనరావుపేట వరుడు కరుణించడం లేదు భానుడు తగ్గడం లేదు ఋతుపవనాల జాడే లేదు. రోహిణి కార్తె ముగిసి మృగశిర ప్రారంభమై పది రోజులు దాటుతున్నా తొలకరి జల్లు పలకరించకపోవడంతో మండే ఎండలతో జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. వరుణుడు కరుణించక బాణుడు శాంతించక అంతకంతకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు ఉక్కిరిబిక్కి అవుతున్నారు. పాఠశాలలు పునఃప్రారంభమైనప్పటికీ మండే ఎండలకు భయపడి తల్లిదండ్రులు విద్యార్థులను బడికి పంపాలంటే ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ సంవత్సరం ఎల్నినో ప్రభావంతో సాధారణం కంటే 60 శాతం వర్షాలు తక్కువగా నమోదవుతాయని ఇప్పటికే వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా ఈదురు గాలులు చిన్నచిన్న పార్టీ వర్షాలు పడుతున్నప్పటికీ కోనరావుపేట మండలంపై పై మాత్రం వరుణుడు కనికరం చూపటం లేదు. జూన్ లో వర్షాలు పడేటి ఇప్పుడు 40 డిగ్రీల సెంటిగ్రేడ్ పైచిలుకే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి అంటే వాతావరణ పరిస్థితి పై ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. గత సంవత్సరం సైతం రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే వర్షాలు పడ్డాయి కానీ ఇప్పుడు అతి తక్కువ వర్షపాతం నమోదు కాగా ఈ సంవత్సరం ఇప్పటికీ తొలకరి జల్లులు పలకరించకపోవడంతో పగటి ఉష్ణోగ్రతలతో పాటు రాత్రి ఉక్కపోతలు కూడా వేసవిని తలపిస్తున్నాయి. ఏప్రిల్ మే నెలలో వినియోగించే విద్యుత్ జూన్ నెలలో కూడా అదే స్థాయిలో వినియోగదారులు వినియోగిస్తున్నారని విద్యుత్ శాఖ అధికారులు సైతం స్పష్టం చేస్తున్నారు. వర్షాకాల ప్రారంభం మాసంలోనే వర్షాభావ పరిస్థితులు నెలకొంటే రానున్న రోజులలో వ్యవసాయం ప్రశ్నార్థకంగా మారుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే దుక్కి దున్నాల్సి నసమయం మించిపోతుంటే నేటికీ వర్షాలు రాకపోవడంతో ఈ సంవత్సరం పంటల పండుడు ప్రశ్నార్థకంగా మారి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విభిన్న వాతావరణ పరిస్థితులు ప్రజల ఆరోగ్యంపై కూడా పడుతున్నాయి. పచ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితులను సాకుగా చూపి పాలకులు ఇప్పటికీ అన్ని రకాల వస్తువుల ధరలను అమాంతం పెంచేస్తుంటే ఈ వర్షాభావ పరిస్థితులను సాకుగా చూపి ఆహార దినుసులపై కూడా వదైన తప్పదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతిలో సంభవిస్తున్న ఈ మార్పుల సమస్త మానవాళిపై అనేక రకాల దుష్ప్ర భావాన్ని చూపక తప్పదని వైద్య నిపుణులు హెచ్చ రిస్తున్నారు. ప్రకృతిని విస్మరించి పర్యావరణాన్ని గాలికి వదిలేసిన ఫలితం గానే వాతావరణంలో ఈ అనూహ్య మార్పులని పలువురు ప్రకృతి ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతిని మనం కాపాడితేనే ప్రకృతి మనలను కాపాడుతుందని హితవు పలుకుతున్నారు. ఇప్పటికైనా వర్షాలు ఈ నెలలో పడితేనే రైతులు పంటలు పండించుకుంటారని లేనిపక్షంలో రైతులకు చాలా ఇబ్బంది ఎదురవుతుంది ఇప్పటికీ కొందరు రైతులు విత్తనాలు నాటారు కొందరు వరి మొలకలు వేశారు వరుడు కోసం వేచి చేస్తూ వర్షాలు పడతాయని ఎదురుచూస్తున్న అన్నదాతకు ఆశలను ప్రకృతి వరణుడు కనికరించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

కేటీఆర్ ఒక వీకెండ్ ఎమ్మెల్యే..

సిరిసిల్లలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లపై

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ఫైర్!

సిరిసిల్లలో టిఆర్ఎస్ జండా ఎగిరే వరకు వస్తూనే ఉంటా

నేరళ్ళ బాధితులకు అండగా ఉంటా.....



సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త నియోజకవర్గ సమస్యలను గాలికొదిలేసి, కేవలం వారంతాల్లో మాత్రమే వచ్చి పోయే ఖీవీకెండ్ ఎమ్మెల్యేఖిగా కేటీఆర్ వ్యవహరిస్తున్నారని తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సిరిసిల్లలో గురువారం రాత్రి నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఇద్దరూ ప్రజా సమస్యలను పట్టించుకోవడంలో ఘోరంగా వైఫల్యం చెందారని ధ్వజమెత్తారు.సిరిసిల్ల సెస్ ను బోర్డులో విలీనం చేసినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఎందుకు మాట్లాడడం లేదని కవిత ప్రశ్నించారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి కట్టిన కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలకు పూర్తిస్థాయిలో నీళ్లు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేత కార్మికుల కోసం షెడ్లు నిర్మించినప్పటికీ, అందులో నేత సంచాలు (మగ్గాలు) ఏర్పాటు చేయకపోవడం కేటీఆర్ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. నేరెళ్ల బాధితులకు వారం రోజుల్లో న్యాయం చేస్తా...గతంలో ఇసుక రవాణాను అడ్డుకున్నందుకు నేరెళ్లలో ఎస్సీ, బీసీ సామాజిక వర్గాలపై అమానుషంగా హింస జరిగిందని కవిత గుర్తు చేశారు. ఆనాటి నేరెళ్ల బాధితులకు అటు కేటీఆర్ గానీ, ఇటు రేవంత్ రెడ్డి, బండి సంజయ్‌లు గానీ ఎలాంటి న్యాయం చేయలేదని విమర్శించారు. బాధితులకు తాను అండగా ఉంటానని, వారం రోజుల్లోనే వారికి న్యాయం జరిగేలా చేసి చూపిస్తానని ఆమె హామీ ఇచ్చారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత పాలకుల బాటలోనే నడుస్తోందని కవిత దుయ్యబట్టారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు కట్టలేక తల్లిదండ్రులు, ఆసుపత్రుల్లో వైద్యం కోసం వెళ్తే విపరీతమైన దోపిడీతో సామాన్యులు అల్లాడిపోతున్నారని ఆరోపించారు. పేదవాళ్లకు ఇళ్లు కూడా దక్కడం లేదని, రైతులను ఇబ్బంది పెడుతున్న ఖియూరియా యాప్‌ఖిను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీలన్నీ అమలయ్యే వరకు తాము విశ్రమించబోమని, ప్రజా క్షేత్రంలో యుద్ధం చేస్తామని హెచ్చరించారు.తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వచ్చిన వెంటనే విప్లవాత్మక మార్పులు తెస్తామని కవిత ప్రకటించారు. పేదలకు ఉచిత విద్యతో పాటు రూపాయి ఖర్చు లేకుండా కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఉచిత వైద్య విద్యను అందిస్తూనే, యువతకు ఉద్యోగాల కల్పన చేపడతామన్నారు. ముఖ్యంగా యువతీ యువకులను గ్రూపులుగా ఏర్పాటు చేసి, ఎలాంటి గ్యారంటీ లేకుండా స్వయం ఉపాధి, వ్యాపారాల కోసం రూ. 2 కోట్ల వరకు ఆర్థిక సాయాన్ని అందిస్తామని వెల్లడించారు. సిరిసిల్ల నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన జెండా ఎగిరే వరకు తమ పోరాటం ఆగేది లేదని కవిత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మజీద్ తదితరులు పాల్గొన్నారు

పర్యావరణ పరిరక్షణ కోసం

కలిసికట్టుగా కృషి చేద్దాం..

రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్



ధర్మపురి,ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణ కోసం కలిసికట్టుగా కృషి చేద్దామని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండలం,తుమ్మెనాల గ్రామంలో గురువారం నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుతూ,వాటిని పరిరక్షించాలని కోరారు.వర్షాలు సమృద్ధిగా కురవాలంటే అందుకు సరిపడా వృక్షాలు ఉండాలని వివరించారు. మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి,వాటిని నాటాలని సూచించారు. వృక్షాల సంఖ్య తగ్గిపోవడంతో గత కొన్ని సంవత్సరాలు నుండి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని, దాంతో భవిష్యత్ తరాలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనబట్ల దినేష్, తహసిల్దార్ శ్రీనివాస్,వివిధ శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గోదాముల నిర్మాణాన్ని

వేగవంతం చేయండి. కలెక్టర్ బి సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: గోదాముల నిర్మాణం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. సహకార శాఖ ఆధ్వర్యం లో తలపెట్టిన యాభై వేల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణానికి అవసరమైన అన్ని చర్యలు తక్షణమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ అధ్యక్షతన ఐదో జిల్లా సహకార అభివృద్ధి మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ధాన్యం సేకరణ లో తెలంగాణ రాష్ట్రం లో మూడో స్థానంలో ఉందన్నారు. పెరుగుతున్న ధాన్యం సేకరణ కు అనుగుణంగా గోదాముల నిర్మాణానికి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. జగిత్యాల రూరల్ మండలం జాబితాపూరు వద్ద సహకార శాఖ ఆధ్వర్యంలో గోదాముల నిర్మాణాని కి ఇప్పటికే భూమి కేటాయింపు చేశామన్నారు. మిగతా పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా సహకార అధికారి ని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా సహకార సంఘాల ఆధ్వర్యం లో సోలార్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసే దిశ గా కార్యాచరణ ను వెంటనే చేపట్టాలని కలెక్టర్ జిల్లా కలెక్టర్ జిల్లా సహకార అధికారి ని ఆదేశించారు. కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత ,జిల్లా సహకార అధికారి సిహెచ్. మనోజ్ కుమార్ , జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్, కరీంనగర్ కేంద్ర సహకార బ్యాంకు ముఖ్య కార్య నిర్వాణాధికారి సత్యనారాయణ రావు, నాబార్డ్ డి డి ఏం, రెడ్కో అధికారి లక్ష్మి కాంత రావు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారి నవీన్ కుమార్, లక్ష్మి నారాయణ, జిల్లా మత్స్య శాఖ అధికారి సురేష్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి పాల్గొన్నారు.

నకిలీ స్టాంపుల గుట్టు రట్టయ్యేనా..!

చందుర్తి అడ్డాగా తయారు చేస్తున్న ముఠా

నకిలీ పత్రాల తయారీతో వెలుగులోకి వచ్చిన వైనం

మీన మీసాలు లెక్కిస్తున్న అధికారులు

చందుర్తి / ప్రభాతవార్త చందుర్తి మండలంలో విచ్చలవిడిగా నకిలీ రబ్బర్ స్టాంపుల తయారీ కొనసాగుతుంది, వేములవాడ కేంద్రంగా అధికారుల నకిలీ ముద్రలు తయారుచేసి మండలం లో పలు గ్రామాల్లో నకిలీ సర్టిఫికెట్లు తయారు చేసి లక్షలు గడిస్తున్నారు, మండలంలో నర్సింగాపూర్, జోగాపూర్, సనుగుల గ్రామాలలో ముగ్గురి పంచాయతీ కార్యదర్శుల పేర్ల మీద నకిలీ స్టాంపులు(ముద్రలు తయారుచేసి) ఏకంగా ఆస్తి మార్పిడి చేస్తూ లక్షల రూపాయలు సూత్రధారులు సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు తూతూ మంత్రంగా కేసులు నమోదు చేసి చేతులు దులువుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి.ఈ నకిలీ స్టాంపులు వ్యవహారం, సనుగుల లో జరిగిన ఆస్తి మార్పిడి బట్టబయలు కావడం తో వేములవాడ సబ్ రిజిస్టర్ లో జరిగే ఆస్తి మార్పిడిల కోసం ఉపయోగించారు, బదిలీ పై వెళ్లిన తహశీల్దార్ పేరు తో నకిలీ స్తాంపులు సృష్టించి సంతకాలు ఫోర్జరీ చేశారు, 2022 సంవత్సరంలో చందుర్తిలో పని చేసిన ఓ తహశీల్దార్ పేరు మీద నకిలీ స్తాంపులు తయారు చేసి సంతకాన్ని ఫోర్జరీ చేసి ఆస్తి మార్పిడి చేసిన వైనం మండలం లో చర్చనీయాంశంగా మారింది.దీంతో సనుగుల లో ఓ వ్యక్తి కి ఆస్తి మర్పిడిలో అనుమానం రావడంతో సమాచార హక్కు చట్టం ద్వారా నకిలీ ధ్రువకర్ర పత్రాలను తీసుకున్నాడు .దీంతో నకిలీ స్టాంప్ ల తయారు చేసినట్లుగా తెలిసింది.దీంతో నకిలీ స్టాంపుల కుంభకోణం బట్టబయలైంది. వేములవాడ కేంద్రంగా నకిలీ స్టాంపుల తయారీ జరుగుతుందని అధికారుల విచారణలో తెలిసింది, వేములవాడలో కొందరు దస్తవేజుల కార్యాలయాలు ఏర్పాటు చేసుకొని అక్రమ వ్యవహారాల రిజిస్టర్ల కోసం నకిలీ స్టాంపులు తయారు చేస్తున్నట్లుగా ప్రచారంలో ఉంది.దీంతో అక్రమాలను సక్రమంగా మార్చే బ్రోకర్ల అడ్డాగా మారిందని చెప్పవచ్చు. ఈ నకిలీ స్టాంపుల. తయారీ పై అధికార యంత్రాంగం దృష్టి సరిస్తే మరిన్ని అక్రమాలు బయట పడే అవకాశం ఉంది, గ్రామాల్లో కొందరు అమాయక ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగలేక తనకున్న ఆస్తి మార్పిడి సమస్యల పరిష్కారం కోసం మధ్యవర్తుల ను ఆశ్రయించడం తో అన్ని తామే చూసుకుంటామని చెప్పి రూ. లక్షలు సొమ్ము చేసుకుంటున్నారని ప్రచారం జరుగుతుంది. దీనిపై తహశీల్దార్ భూపతి ని వివరణ కోరగా నకిలీ స్టాంపులు, ఫోర్జరీ సంతకం వాస్తవమేనని ఈ సర్టిఫికెట్ తో తమ కార్యాలయానికి సంబంధం లేదన్నారు, మెజిస్ట్రేట్ సంతకాన్ని ఫోర్జరి చేసిన వారిపై కేసు నమోదు కోసం పోలీస్ స్టేషన్ కు నివేదిక అందించామన్నారు.

మురికి కాలువలు, ఖాళీ స్థలాల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు

మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి పట్టణ పరిధిలోని మురికి కాలువలు, ఖాళీ స్థలాలలో ఎవరైనా చెత్తాచెదారం వేసి పారిశుధ్యానికి విఘాతం కలిగిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య హెచ్చరించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు నెల రోజుల పాటు నిర్వహించే శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం పెద్దపల్లి పట్టణంలోని 1వ వార్డు మరియు 4వ వార్డులలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ పనులను ఆయన పరిశీలించారు. వర్షాకాలం దృష్ట్యా కౌన్సిలర్లు తమ వార్డులలో ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, లోతట్టు ప్రాంతాలను గుర్తించి నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఓపెన్ ప్లాట్లను శుభ్రంగా ఉంచుకునేలా యజమానులకు తెలియజేయాలని, లేనియెడల జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. పట్టణ ప్రజలు మురికి



కాలువల్లో, ఓపెన్ ప్లాట్లలో చెత్త వేయకుండా మున్సిపల్ ఆటో రిక్షాలకు అందించాలని కోరారు. మంచినీటికి ఇబ్బంది లేకుండా రోజువారీ తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పురేల్ల శైలజ సుధాకర్, కొమ్ము సుధాకర్, వార్డు అధికారులు నవ్య ప్రణీత, వెంకటేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి, ఆర్పీలు సంధ్య, ఆనంతుల పద్మ, లక్కీ రెడ్డి శోభ రాణి, వాటర్ లైన్‌మెన్ కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాతినిధ్య సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం

రామగిరి ప్రభాతవార్త

రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ప్రాతినిధ్య సంఘం అయినటువంటి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) ప్రతినిధులతో గురువారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, తో ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో పన్నూరు క్రాస్ రోడ్ నుండి ఓసిపి1 ఫేస్2 వరకు రోడ్డు వేయడం, సెంటినరీ కాలనీ డిస్పెన్సరీ నందు రెండు ఏసీ లను, ఫిజియోథెరపీ రూమును ఏర్పాటు చేయడం, రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఉన్న యోగా మందిరం పై రేకులు మార్చి ఫ్లోర్ టైల్స్ వేయడం, ఓసిపి1, ఓసిపి2, ఏ ఎల్ పి లలో ఉన్నటువంటి స్క్రాప్ ను సేల్ చేయడం, జీడీకే10 వ గని మూసి వేస్తున్నందుకుగాను అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను ఓ సి 1, ఓసి 2 లకు బదిలీ చేయడం, సీఎం పిఎఫ్ లో కొత్త విధానం 2018 నుండి పేమెంట్ టైటిల్స్ ఉంటేనే పెన్షన్ ఇస్తామని అంటున్నారని, వెంటనే పరిష్కారం చేసి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు ఇబ్బంది పడకుండా చూడడం, డంపర్లు, డోజర్లు, షావల్స్, లలో ఉన్న పాత ఏసీలను మరమ్మతులు చేయడం వల్ల ఖర్చు ఎక్కువ అవుతుందని అయినా సరిగా పనిచేయడం లేదని కొత్త ఏసీలను అమర్చాలని, జీఎం కార్యాలయం, ఓసిపి1, ఓసిపి2, అడ్రియాల లాంగ్ వాల్ లలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎలక్ట్రికల్ వాహనాల కోసం చార్జింగ్



పాయింట్లను ఏర్పాటు చేయడం, ఓసిపి2 ఉపరితల గని నుండి మెయిన్ రోడ్డు కు వెళ్లే రోడ్డుపై ఆర్ అండ్ బి వారిచే స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయించడం, అడ్రియాల లాంగ్ వాల్ గని ఆవరణలో గల ఆర్వో ప్లాంట్ను మరమ్మతులు చేయించడం, లాంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పొరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు ఎ.రామారావు, తిరుపతి, సాయికృష్ణ, ఎన్.శ్రీనివాస్ రావు, ఎస్ఓటుజిఎం బండి సత్య నారాయణ, ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి ఫ్యాటింగ్, ఐ ఇ డిజియం బి.టి. మురళీ కృష్ణ, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, సిహెచ్పి డిజియం కాశీ విశ్వేశ్వర రావు, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఇంజినీర్ చంద్ర శేఖర్, మేనేజర్ కె.వి.రామరావు, డివైపియం వంశీధర్, తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల బైపాస్‌పై ఘోర రోడ్డు ప్రమాదం ఒకరు మృతి : ఇద్దరికి తీవ్ర గాయాలు

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవిం చింది. సిరిసిల్ల బైపాస్ రోడ్డుపై నిలిపి ఉంచిన డీసీఎం వ్యాన్‌ను ఒక కారు వెనుక నుండి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమా దంలో కారులో ప్రయాణిస్తున్న వారిలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.పోలీసులు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... జగిత్యాల, రాయికల్, మంచిర్యాల ప్రాంతాలకు చెందిన ముగ్గురు ప్రయాణికులు హైదరాబాద్ విమానాశ్రయం (శంషాబాద్) నుంచి కారులో తమ స్వగ్రామాలకు బయలుదేరారు. ఈ క్రమంలో కారు సిరిసిల్ల బైపాస్ రోడ్డుపైకి రాగానే ఒక్కసారిగా అదుపు తప్పి, రోడ్డు పక్కన నిలిపి ఉంచిన డీసీఎం వాహనాన్ని వేగంగా ఢీకొట్టింది.ప్రమాద



తీవ్రత చాలా ఎక్కువగా ఉండటంతో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమై ముక్కలైంది. ఈ ప్రమాదంలో కారులోని ప్రయాణికులతో పాటు డీసీఎంలో ఉన్న వారికి కూడా గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి, తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న వెంటనే సిరిసిల్ల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద స్థలాన్ని పరిశీలించి, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాహనాలను పక్కకు తొలగించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు జరుపుతున్నారు.

ఇంట్లో ఉరివేసుకుని మేదరి బస్తీకి చెందిన వ్యక్తి మృతి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

గోదావరిఖని మేదరి బస్తీలో నివసించే పూనగంటి మధుకర్ కుటుంబంలో తలెత్తిన ఆర్థిక వివాదాల కారణంగా ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు ధృవీకరించారు. గోదావరిఖని ఒకటో పట్టణ పోలీస్ ఇన్స్పెక్టర్ సయ్యద్ అఫ్జలుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం, మేదరి బస్తీకి చెందిన మధుకర్ వడ్రంగి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత కొన్ని రోజులుగా భూమి కొనుగోలుకు డబ్బులు కట్టే విషయంలో అతని భార్య లావణ్య, ఆమె తమ్ముడు గణేష్‌లతో ఇంట్లో గొడవ జరుగుతోంది. ఈ క్రమంలో జూన్ 17 రాత్రి 11 గంటల 18 నిమిషాలకు మధుకర్ తన సెల్ఫోన్ లో సెల్ఫీ వీడియో రికార్డ్ చేసి, తన చావుకు భార్య, ఆమె తమ్ముడే కారణమని వాట్సాప్ స్టేటస్



పెట్టాడు. గమనించిన అతని తండ్రి నందయ్య, తమ్ముడు మాధవాచారి కలిసి వెంటనే మేదరి బస్తీలోని ఇంటికి వెళ్లి చూడగా మధుకర్ చీరతో ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు. వెంటనే అతడిని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ రాత్రి 12 గంటల 15 నిమిషాలకు మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుని తండ్రి నందయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ పేర్కొన్నారు.

నేరాలు-దారుణాలు

మండలంలో ఎక్సైజ్ దాడులు

కాల్వ శ్రీరాంపూర్- ప్రభాతవార్త:



ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గురువారం మండలంలోని తారుపెల్లి గ్రామంలో ఎక్సైజ్ అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమంగా గుడుంబా తయారీకి నిల్వ ఉంచిన 500 లీటర్ల బెల్లం పానకాన్ని గుర్తించి ధ్వంసం చేశారు.అనంతరం మండల కేంద్రంలో నిర్వహించిన తనిఖీల్లో బత్తిని హేమలత అనే మహిళ వద్ద నుంచి 5 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని ఆమెపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు మాట్లాడుతూ అక్రమ మద్యం తయారీ, రవాణా, నిల్వ లేదా విక్రయం చట్టరీత్యానేరమనిఅధికారులు హెచ్చరించారు. మండల పరిధిలో ఎవరైనా గుడుంబా తయారీ లేదా విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ దాడుల్లో సుల్తానాబాద్ ఎక్సైజ్ ఎస్సై చిరంజీవి, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్సై వెంకటేశ్వరరావు, ఎస్సై కొత్తరాజు, హెడ్ కానిస్టేబుళ్లు సురేష్, రవీందర్, శ్రీకాంత్, సుమన్, సతీష్, అనిల్, రాజు, రాజేందర్, కవిత, కోటేశ్వర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడు మృతి

ఓదెల మండల కేంద్రంలో విషాదం

కుటుంబ పెద్దను కోల్పోయిన భార్య, ముగ్గురు కుమార్తెలు

ఓదెల,ప్రభాత వార్త :

ఓదెల మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు ఐలు బిక్షపతి గౌడ్ ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుంచి కిందపడి మృతి చెందాడు. వృత్తి రీత్యా కల్లు తీసే పనిలో భాగంగా గురువారం తాటిచెట్టు ఎక్కిన ఆయన, ప్రమాదవశాత్తు చెట్టు పై నుంచి జారిపడటంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న బిక్షపతి అకాల మరణంతో భార్య సరోజన, ముగ్గురు కుమార్తెలు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మృతుడి కుటుంబ సభ్యుల రోదనలు స్థానికులను కలచివేశాయి.ఈ ఘటన ఓదెల మండల కేంద్రంలో విషాదాన్ని నింపగా, గ్రామస్తులు మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అలాగే కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుని తగిన ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

అనుమానాస్పద స్థితిలో వలస కూలి మృతి

సరస్వతి రైస్ మిల్లులో ఘటన

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

అనుమానాస్పద స్థితిలో వలస కూలి సాదా ప్రేమ్ కుమార్(20) మృతి చెందినట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..కోనరావుపేట మండలం కొలనూరు గ్రామ శివారులోని సరస్వతి రైస్ మిల్లులో హమాలీ పని చేస్తున్నటువంటి బీహార్ రాష్ట్రం సహర్సా జిల్లా లాల్పూర్ గ్రామానికి చెందిన సాదా ప్రేముకుమారు స్థానిక రైస్ మిల్లులో అమాదిగా పనిచేస్తున్నాడని అన్నారు. రోజువారి కూలీ చేసుకున్న అనంతరం రాత్రి సమయంలో భోజనం చేసి రైస్ మిల్లు ఆవరణలో తోటి హమాలితో నిద్రించాడని, ఉదయాన్నే లేచిన ప్రేమ్ కుమార్ తన తోటి హమాలీ అరవింద్ తో తనను ఏదో విషపురుగు పుట్టినట్టు కుట్టినట్టు అనిపిస్తుందన్నారని తెలిపారు.గొంతంతా నొప్పిగా ఉందనిచెప్పి, ఒక్కసారిగా స్పృహ కోల్పోగా వెంటనే రైస్ మిల్ లో పనిచేస్తున్న టేకేదార్ పచౌట్ చంచల్ కుమార్, సాగర్ లు అను ఇద్దరూ ద్విచక్ర వాహనంపై సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని ప్రథమ చికిత్స అందించారన్నారు. చికిత్స పొందుతూ ప్రే కుమార్ చనిపోయినట్లు డాక్టర్లు నిర్ధారించారని తెలిపారు. టేకేదారు చంచల్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి అనుమానదాస్పద స్థితి మృతిగా నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా వలస కూలీల భద్రత విషయంలో రైస్ మిల్లు యాజమాన్యం నిరక్ష్యం చేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

వృద్ధులకు టాస్కా ఆసరా

వయోవృద్ధుల వేధింపుల నిరోధక అవగాహన సదస్సు

కోరుట్ల, ప్రభాతవార్త :



వృద్ధులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ఆసరా ఉందని సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు. ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ ఆధ్వర్యంలో 15 వ ప్రపంచ వృద్ధుల వేధింపుల నిరోధక అవగాహన దినోత్సవంను అసోసియేషన్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 24 మంది సీనియర్ సిటిజెన్లను టాస్కా రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ చేతుల మీదుగా అసోసియేషన్ మెమంటోలు, చట్టం పిలుపు పుస్తకాలను అందించి పట్టు శాలువాలతో సన్మానించారు. అనంతరం హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లాలో జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, మెట్ పల్లి ఆర్డీ వో నర్సింహా రావులు వృద్ధుల కేసుల పరిష్కారం లో తమ అసోసియేషన్ సహకారం తో రాష్ట్రములో నెంబర్ వన్ గా నిలిచారన్నారు. తల్లి దండ్రులైన వృద్ధులను నిరాధరణకు, వేధింపులకు గురించేస్తే వారి కొడుకులు, కూతుర్లు, వారసులకు 6 మాసాల జైలు శిక్ష తో పాటు జరిమానా ఆర్డీవో విధిస్తారని, మాయ మాటల్తో, మోసం తో ఆస్తులు రిజిస్ట్రేషన్ చేసుకొని పోషించక పొతే తిరిగి అట్టి ఆస్తులను తల్లి దండ్రుల పే రిట మార్చే అధికారం తో పాటు ప్రభుత్వ ఉద్యోగులయి న వారు తమ తల్లి దండ్రుల ను నిరాధరణకు గురి చేస్తే వారి వేతనం లో నుంచి ప్రతి నెల 15 శాతం లేదా, రూ. 10 వేలు కట్ చేయించి వారి తల్లి దండ్రుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయించే అధికారం కలెక్టర్ కు ఉందని చట్టాల్లోని అంశాలను వివరించారు. ప్రభుత్వ ఉద్యోగుల తల్లి దండ్రుల పోషణ చట్టాన్ని అమలులోకి తెచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణారెడ్డి, సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి,జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాతం,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎం ఎం. డి. యాకూబ్,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం,వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం, ఉపాధ్యక్షులు ఎం. డి. సైఫోద్దీన్, గుంటుక సాంబ మూర్తి,కోశాధికారి ఏన్. లక్ష్మ ణ్ నారాయణ, ఏ. వెంకటేశ్వర్ రావు, అశోక్, ప్రకాష్, కోరుట్ల, కథలాపూర్, మేడి పల్లి మండలాల సీనియర్ సిటిజెన్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అపాయింట్‌మెంట్ లెటర్లు పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల అరుణోదయ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు బజాజ్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో శిక్షణ లో ఎంపికైన విద్యార్థులకు అపాయింట్‌మెంట్ లెటర్లు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందజేశారు. బజాజ్ ఫైనాన్స్ సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ నైపుణ్యాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగానికి సంబంధించిన అంశాలతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసం, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ వారి భవిష్యత్ ఉజ్వలంగా ఉండాలని ఎమ్మెల్యే సంజయ్ కోరారు..ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి వికసిత్ భారత్

12 సంవత్సరాల సుపరిపాలన పై మేధావుల సదస్సు

జాతీయ మహిళ మోర్చా అధ్యక్షురాలు వనతి శ్రీనివాసన్, సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వయి హరీష్ బాబు

కోరుట్ల, ప్రభాతవార్త :



వికసిత్ భారత్ 2047 అనేది భారతదేశం స్వాతంత్ర్య శతాబ్ది నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే జాతీయ దృష్టికోణంప్రధానమంత్రి వికసిత్ భారత్ 12 సంవత్సరాల సుపరిపాలన పై మేధావుల సదస్సు నిర్వహిస్తున్నట్లు జాతీయ మహిళ మోర్చా అధ్యక్షురాలు వనతి శ్రీనివాసన్, సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వయి హరీష్ బాబు అన్నారు. ప్రధానమంత్రి వికసిత్ భారత్ - 12 సంవత్సరాల సుపరిపాలనలో భాగంగా మేధావుల సదస్సు పట్టణంలోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాల పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా "సేవ, సుశాసన్, గరీబ్ కళ్యాణ్ - 12 సంవత్సరాలు" అనే అంశంపై మేధావుల సదస్సులు నిర్వహించబడుతున్నాయన్నారు దేశ అభివృద్ధి, సుపరిపాలన, ప్రజా సంక్షేమ పథకాల ప్రభావంపై మేధావులు, విద్యావేత్తలు, వైద్యులు, న్యాయవాదులు, పారిశ్రామికవేత్తలు, సామాజిక ప్రముఖులతో చర్చించడం జరుగుతుందన్నారు. గత 12 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడం. వికసిత్ భారత్ !!2047 లక్ష్య సాధనలో మేధావుల సూచనలు స్వీకరించడం, యువత, మహిళలు, రైతులు, మధ్యతరగతి ప్రజల సాధికారతపై చర్చించడం, డిజిటల్ ఇండియా, మోలిక సదుపాయాలు, ఆత్మనిర్భర్ భారత్, సంక్షేమ పథకాల ఫలితాలను సమీక్షి స్తున్నామన్నారు భారతదేశ ఆర్థికాభివృద్ధి, సామాజిక సంక్షేమం, సాంకేతిక పురోగతి, సుశాసనం, సమగ్రాభివృద్ధి ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయన్నారు. గత 12 సంవత్సరాలుగా దేశం సుపరిపాలన, పారదర్శకత, ప్రజా సంక్షేమం దిశగా వేగంగా ముందుకు సాగుతోందని, వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనకు ప్రతి పౌరుడు భాగస్వామి కావాలన్నారు. మేధావుల ఆలోచనలు, యువత శక్తి, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మిద్దామని, భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే సంకల్పంతో ముందుకు సాగుతున్న "వికసిత్ భారత్ - 2047" లక్ష్య సాధనలో ముందుకు సాగుతుందన్నారు. దేశ అభివృద్ధి అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి భాగస్వామ్యంతో సాధ్యమయ్యే మహత్తర లక్ష్య ం."సబ్కా సాథ్ - సబ్కా వికాస్ - సబ్కా విశ్వాస్ - సబ్కా ప్రయాస్" అనే స్ఫూర్తితో వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని చేరుకోవడానికి మనమందరం కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వై అనూప్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పుదరి అరుణ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి, జగిత్యాల జిల్లా ప్రభారీ గడ్డం శ్రీనివాస్, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఒడ్డెపెల్లి శ్రీనివాసన్, రాష్ట్ర నాయకులు రుద్ర శ్రీనివాస్, ఐఎంఏ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు డాక్టర్ స్వీటీ అనూప్, కోరుట్ల పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మ ణ్ నారాయణ, జిల్లా కార్యదర్శి సుదవేణి మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గిన్నెల శ్రీకాంత్ లతో పాటు పలు వార్డుల ఇన్చార్జులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

ఎంపీపీఎస్ తాండ్రియల్‌లో ప్రీప్రైమరీ కార్యక్రమానికి శ్రీకారం

- చిన్నారుల తొలి అడుగులకు డి ఈ ఓ. కె. రాము ఆశీస్సులు

కథలాపూర్ ప్రభాతవార్త.



జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము. ఎంపీపీ ఎస్ తాండ్రియల్ పాఠశాలను సందర్శించి, పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రీ ప్రైమరీ కార్యక్రమాలను పరిశీలించి అభినందించారు. ప్రీప్రైమరీ పిల్లల కోసం రూపొందించిన ఆకర్షణీయమైన అభ్యాస వాతావరణం, ఆటల ఆధారిత బోధన, రైమ్ టైం, స్టోరీ టైం, ప్రీ న్యూమరసీ. ప్రీరైటింగ్ కార్యకలాపాలను ఆయన ప్రశంసించారు.ప్రీ ప్రైమరీ కార్యక్రమం మొదటి రోజు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ప్రతి చిన్నారి యొక్క మొదటి అడుగు ను ప్రత్యేకంగా తీసుకొని పాఠశాల రికార్డులలో భద్రపరిచారు. ఈ వినూత్న కార్యక్రమం తల్లిదండ్రులను, అధికారులను ఎంతో ఆకట్టుకుంది.ఈ సందర్భంగా డి ఈ ఓ కె. రాము తన కుమార్తె గుండు వియా ను అదే ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసాన్ని చాటిన గుండు విజయ్ కుమార్ ప్రధానోపాధ్యాయుని ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ ఎస్ ఓ మందా చంద్రశేఖర్ రెడ్డి ఏ ఎం ఓ నీరజ కేజీబీవీ ఎస్ఓ డ్ కిషన్ రావు ఎస్ సి ఎక్స్ హెచ్ఎం , ప్రసాద్. సి ఆర్ పి ఉపాధ్యాయులు రవి, నరేష్, సత్య, మధు, అనూష గార్లు, తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

దీక్ష స్కూలు ప్రారంభోత్సవం లో పాల్గొన్న బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి బోగ శ్రావణి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన దీక్ష మంతోసరి స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్. బోగ శ్రావణి ఈ కార్యక్రమంలో గడ్డల లక్ష్మ ణ్, ఠాకూర్ పవన్ సింగ్, గాదాసు రాజేందర్, నారపాక అశోక్, కాశెట్టి తిరుపతి, మంచే రాజేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి రాజేష్ గౌడ్ పరామర్శించిన సినీ హీరో మహేష్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాజీ సీనియర్ మంత్రివర్యులు తెలంగాణ రాష్ట్ర తొలి ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ శ్రీ గోడిశెల రాజేశం గౌడ్ ని, సినీ హీరో మహేష్ కుమార్ గౌడ్ జగన్నాథ గౌడ్ మాచిడి కలిసి మాజీ మంత్రి రాజేశం గౌడ్ నివాసానికి వెళ్లి ఆయనను ఆత్మీయంగా పరామర్శించారు.మోకాలి మార్పిడి శస్త్రచికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న శ్రీ గోడిశెల రాజేశం గౌడ్ ని కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షి ంచారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు

కలెక్టర్ కె .హరిత

కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 18, ప్రభాతవార్త :



రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ కె. హరిత తెలిపారు. గురువారం ఆసిఫాబాద్ మండలం బురుగూడా గ్రామంలోని కళావతి ట్రేడర్స్ ఫర్టిలైజర్ దుకాణంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పత్తి విత్తనాల ప్యాకెట్లను పరిశీలించి, స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. దుకాణంలో ఉన్న విత్తనాలు, ఎరువుల స్టాక్ వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయకపోవడంపై యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో నమోదు చేయాలని, అదేవిధంగా దుకాణంలో ఏర్పాటు చేసిన బోర్డుపై అందుబాటులో ఉన్న విత్తనాలు, ఎరువుల వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులను మోసం చేసే విధంగా నకిలీ పత్తి విత్తనాల విక్రయాలను ప్రభుత్వం ఏమాత్రం సహించదని స్పష్టం చేశారు. అలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం నిషేధించిన గడ్డి మందులు, ఇతర వ్యవసాయ రసాయనాల విక్రయం జరిగితే సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎరువులు, విత్తనాల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు తప్పనిసరిగా ప్రతీ వ్యాపారి పాటించాలని సూచించారు.

బాసర గోదావరి పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లు

-కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్, జిల్లా ప్రతినిధి, జూన్ 18, ప్రభాతవార్త:



వచ్చే ఏడాది బాసరలో జరగనున్న గోదావరి పుష్కరాలకు విచ్చేయనున్న లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పుష్కరాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అన్ని పనులను యుద్ధప్రాతిపదికన ముందస్తుగానే పూర్తి చేయాలని సూచించారు.పాత పుష్కర ఘాట్లకు అవసరమైన మరమ్మతులు చేపట్టడంతో పాటు, రద్దీకి అనుగుణంగా అవసరమైన చోట కొత్త ఘాట్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. పుష్కర ఘాట్లను భక్తులకు కనువిందుగా ఉండేలా సుందరీకరించాలని, కళ్యాణ కట్ట, పిండ ప్రదాన వేదికలు, దుస్తులు మార్చుకునే గదులను తక్షణమే నిర్మించాలని స్పష్టం చేశారు. చేపట్టే ప్రతి నిర్మాణ పనిలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ఘాట్ల సమీపంలో భక్తులకు తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఆయా శాఖల అధికారులు తమకు కేటాయించిన పనులకు సంబంధించిన పూర్తి స్థాయి ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే బాసర ఆలయ మాస్టర్ ప్లాన్‌పై కూడా ఈ సమావేశంలో చర్చించారు.ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, బాసర ఆలయ ఈవో అంజనా దేవి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్‌తో పాటు వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

-కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, జూన్ 18, ప్రభాతవార్త:



జిల్లా వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని భీమారం మండలంలోని అటవీ ప్రాంతంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, డి.సి.పి. ఎ. భాస్కర్, జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, తహసిల్దార్ సదానందం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్, అటవీ డివిజనల్ అధికారి సర్వేశ్వర్, సర్పంచ్ విజయలక్ష్మి లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని తెలిపారు. శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో కృషి చేసి మొక్కలు నాటి సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. 2026 వనమహోత్సవంలో జిల్లాకు కేటాయించిన 41 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో సాధించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నర్సరీలలోని మొక్కల వివరాలను, ప్లాంటేషన్ చేసే సైట్ల రిజిస్ట్రేషన్, సంబంధిత వివరాలను కేటాయించబడిన ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని తెలిపారు. మొక్కలు నాటిన తర్వాత జియో ట్యాగింగ్ పూర్తి చేసి, రోజువారీగా వివరాలను నవీకరించాలని తెలిపారు. రహదారులకు ఇరుప్రక్కల పెద్ద చెట్లు నాటాలని, నాటిన ప్రతి ఒక్క మొక్క ఎదిగేలా సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల ఆవరణలో పూలు, పండ్ల మొక్కలు నాటాలని, జిల్లాలో గనులు దృష్ట్యా ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయని, ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటడం ద్వారా ఉష్ణోగ్రతలు అదుపులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బస్సులు నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు

ట్రాఫిక్ ఎస్ ఐ సహదేవ్ సింగ్



పెద్దపల్లి, ప్రభాతవార్త: విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని పాఠశాల వాహనాలకు అన్ని రకాల రికార్డులు పక్కాగా ఉండాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే స్కూల్ బస్సులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ ఐ సహదేవ్ సింగ్ హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ ఎస్ ఐ సహదేవ్ సింగ్ తన సిబ్బందితో కలిసి స్కూల్ బస్సులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్సులకు సంబంధించిన ఫిట్నెస్ పత్రాలు, భద్రతా ప్రమాణాలు, ఇన్సూరెన్స్, ఇతర ముఖ్యమైన పత్రాలను నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల ప్రాణాలతో ముడిపడి ఉన్న వాహనాల నిర్వహణలో యాజమాన్యాలు నిరక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. ప్రతీ వాహనానికి ఫిట్నెస్ సర్టిఫికెట్ ఖచ్చితంగా ఉండాలని, డ్రైవర్లు అనుభవం ఉన్న వారై ఉండాలని స్పష్టం చేశారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల ప్రకారం జిల్లా వ్యాప్తంగా ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలకు విరుద్ధంగా నడిపే బస్సులను సీజ్ చేస్తామని ఎస్ఐ సహదేవ్ సింగ్ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఐ నరేష్ కుమార్‌కు శుభాకాంక్షలు కాంగ్రెస్ నేతలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన నరేష్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మ్యాకల మల్లేశం, వార్డు సభ్యుడు నరెడ్ల గౌతమ్ రెడ్డి, గట్ల మల్లారెడ్డి, నరెడ్ల శ్రీకాంత్ రెడ్డి, బొక్కెన అరుణ్ కుమార్, మోటం హన్మాండ్లు తదితరులు ఎస్ఐ నరేష్ కుమార్ ని కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. కొడిమ్యాల మండలంలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తోందని, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ విధుల్లో విజయవంతంగా కొనసాగాలని వారు ఆకాంక్షించారు.

ఓదెలలో ఘనంగా పోచమ్మ తల్లి జోగు బోనాలు

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో రైల్వే స్టేషన్ సమీపంలో ఎస్సారెస్పీ కెనాల్ వద్ద గల పోచమ్మ తల్లి మారుకొలుపు సందర్భంగా గురువారం పూజ కార్యక్రమంతో ప్రారంభమై అమ్మ వారికి బొడ్రాయి కి గంగా స్నానం చేసి గ్రామంలో జోగు కార్యక్రమం నిర్వహించారు అనంతరం పోచమ్మ తల్లికి మహిళలు బోనాలను ఎత్తుకొని డప్పు చప్పులతో పంబాల వారి జమిడిక చప్పుల మధ్య శివసత్తుల పూనకాలతో పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ , కనికిరెడ్డి సూరి, మహిళలు వివిధ కుల సంఘాల సభ్యులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

భక్తిశ్రద్ధలతో కాపులపల్లి చిన్నయ్య, పెద్దయ్య దేవుని విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

గ్రామంలో అత్యంత వైభవంగా సాగిన దేవుని పెద్ద పట్నాల వేడుకలు

సర్పంచులకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

పెద్దపల్లి మండలం కాపులపల్లి గ్రామంలో చిన్నయ్య, పెద్దయ్య దేవుని విగ్రహ ప్రతిష్టాపన, పెద్ద పట్నాల వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. గ్రామ సర్పంచ్ మల్లేష్ యాదవ్, ఉపసర్పంచ్ గాజుల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆధ్యాత్మిక వేడుకలకు కాపులపల్లి గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, భక్తులు వందలాదిగా తరలివచ్చారు. ఆలయంలో చిన్నయ్య, పెద్దయ్య దేవుని నూతన విగ్రహాలను ప్రతిష్టించి, అర్చకుల వేదమంత్రాల మధ్య ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామీణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ పెద్ద పట్నాల వేడుకలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ ఉత్సవాల సందర్భంగా పెద్దపల్లి మండలంలోని వివిధ గ్రామాల నుండి విచ్చేసిన సర్పంచులను, ఇతర ప్రజాప్రతినిధులను కాపులపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజాప్రతినిధులు, భక్తులు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



వర్షకొండలో సామూహిక అక్షరాభ్యాసం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

మండలంలోని వర్షకొండ గ్రామంలో ఎంపీపీఎస్ పాఠశాలలో బుధవారం నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం పండుగ వాతావరణంలో ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ పొనకంటి వెంకట్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి వారి విద్యా ప్రస్థానానికి శుభారంభం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యకు అధిష్ఠాన దేవత అయిన శ్రీ సరస్వతి దేవి ఆశీస్సులతో విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి తమ కుటుంబానికి, గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అక్షరాభ్యాసం అనేది కేవలం అక్షరాలు దిద్దడం మాత్రమే కాకుండా, జ్ఞాన ప్రపంచంలోకి వేసే తొలి అడుగు అని పేర్కొన్నారు. ఈ చిన్న అడుగులే భవిష్యత్తులో గొప్ప విజయాలకు బాటలు వేస్తాయని అన్నారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్



పంపిణీ చేశారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ వర్షకొండ ప్రధానోపాధ్యాయులు రాజేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ విజయ భాస్కర్, తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ విజయ భాస్కర్ మాట్లాడుతూ, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందేలా పాఠశాల నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

ప్రజాసేవలో పంచాయతీ కార్యదర్శి

-49 సార్లు రక్తదానంచేసి యువతకు ఆదర్శం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూనే సామాజిక సేవలోనూ ముందుంటూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోదూర్ గ్రామానికి చెందిన గుడురు శ్రీకాంత్ ఇబ్రహీంపట్నం మండలం వేముల కుర్తి గ్రామ కార్యదర్శిగా నిధులు నిర్వహించిన ఆయన ఇటీవలే మల్లాపూర్ మండలం మెగిలిపేట్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా బదిలీపై వెళ్లారు. ఓ పాజిటివ్ రక్తం గల శ్రీకాంత్ ఇప్పటి వరకు అత్యవసరంగా 49 సార్లు రక్తదానం, 12 సార్లు ప్లేట్‌లెట్స్ దానం చేసి అనేక మంది ప్రాణాలను కాపాడి నేటి యువతకు ఆదర్శంగా నిలిచాడు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం కోసం బాధిత కుటుంబాలు ఎదురుచూస్తున్న సమయంలో సమాచారం అందగానే నేనున్నాను అంటూ స్పందించడం శ్రీకాంత్ ప్రత్యేకత ఓ పాజిటివ్ రక్తం అవసరం ఉందని తెలవగానే వెంటనే బ్లడ్ బ్యాంక్‌కు చేరుకుని రక్తదానం చేసి ప్రాణదాతగా నిలవడం ఆయన ప్రత్యేకత, ఇలా ఎంతోమందికి అత్యవసర సమయంలో రక్తదానము, ప్లేట్ లెట్స్ దానం చేసి ప్రాణదాతగా నిలిచారు.

సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర:

రక్తదానంతో పాటు తాను ఉంటున్న గ్రామంలో పాటు పరిసర గ్రామాల ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం చేయడం, అవసరమైన వారికి స్నేహితుల ద్వారా విరాళాలు సేకరించి ఆర్థిక సహాయ సహకారం అందించడం ఆయన ప్రత్యేకత, యువతను సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహించడం వంటి కార్యక్రమాల్లో శ్రీకాంత్ చురుకుగా పాల్గొంటూ, పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. కరోనా సమయంలో కూడా తాను పుట్టిన ఊరు గోదురు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు, పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న వేములకుర్తి గ్రామములో యువతను ప్రోత్సహిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అనేక సేవలందించారు.

కుటుంబం నుంచే సేవా స్ఫూర్తి:

గోదూర్ గ్రామానికి చెందిన గుడురు గణేష్, కళావతి దంపతుల కుమారుడైన శ్రీకాంత్‌కు చిన్ననాటి నుంచే సేవాభావం అలవడింది. గ్రామంలో ప్రజలకు వైద్య సేవలు అందించిన తండ్రి గణేష్‌ను ఆదర్శంగా తీసుకుని తాను కూడా సామాజిక సేవలో తనదైనశైలిలో అడుగులు వేశారు.

యువతకు ఆదర్శం :

స్వప్రయోజనాలకే పరిమితమవుతున్న నేటి సమాజంలో ఉద్యోగ బాధ్యతలతో పాటు సమాజానికి సేవ చేయడం ద్వారా శ్రీకాంత్ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. రక్తదానం ప్రాణదానమనే సందేశాన్ని తన సేవల ద్వారా యువతకు చాటుతూ తాను యువతకు దర్శ ఆదర్శంగా నిలుస్తున్నాడు.

సన్మానాలు - ప్రశంసలు:

శ్రీకాంత్ చేస్తున్న రక్తదానం, ప్లేట్‌లెట్స్ దానం సేవలను గుర్తించిన పలు స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు శ్రీకాంత్‌ను పలుమార్లు సన్మానించాయి. ఆయన సేవలను పలువురు ప్రముఖులు అభినందించారు



శ్రీకాంత్ మాటల్లో :

సామాజిక సేవలో యువత ముందుండాలి, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం వల్ల కలిగే సంతృప్తి, ఆనందం ఎంతో గొప్పది ఆపదలో ఉన్నవారి బంధువుల్లో కనిపించే ఆనందం వెలకట్టలేనిది, ప్రతి ఒక ఆరోగ్యవంతుడు రక్తదానం చేయాలి, మన చిన్న సహాయం మరొకరి ప్రాణాలను కాపాడగలదు, కొన్ని కుటుంబాల్లోనైన ఆనందాన్ని నింపే గలదు ఆరోగ్యవంతంగా ఉన్న యువత ముందుకు రావాలని శ్రీకాంత్ కోరారు.

కామదేనువు విగ్రహ ప్రతిష్టాపన

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

మండలంలోని జగ్గాసాగర్ గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు బోన్ల రమేష్ జగ్గాసాగర్ లో నిర్మించిన గోశాలలో కామధేనువు మాత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని పండితులు మాధవాచార్యులు వేదమంత్రోచ్చారణల మధ్య నిర్వహించగా..కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గాసాగర్ గ్రామ సర్పంచ్ పుల్ల జగన్ గౌడ్,బండలింగాపూర్ గ్రామ వాస్తవ్యులు,నమో మిషన్ వందేమాతరం మస్కట్ శాఖ అధ్యక్షులు ఇట్టేడి



ప్రతాప్ రెడ్డి లు పాల్గొని గోసేవ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.గోశాల నిర్మాణం ద్వారా గోవుల సంరక్షణకు కృషి చేస్తున్న బోన్ల రమేష్‌ను అభినందించారు.

ఆన్లైన్ రంగాల ఉద్యోగులు, గిగ్ వర్కర్ల వివరాలూ లేబర్ ఫోర్స్ సర్వేలో నమోదు

ఉమ్మడి జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: జాతీయ గణాంక శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వేలో సాంప్రదాయ వృత్తులతో పాటు జోమాటో, స్విగ్గీ, రాపిడో, ఓలా, ఉబర్ వంటి ఆన్లైన్ ప్లాట్‌ఫారమ్ లలో పనిచేసే గిగ్ వర్కర్ల సమాచారాన్ని కూడా క్షేత్రస్థాయిలో సేకరిస్తున్నామని ఉమ్మడి జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. గురువారం పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ గణాంక శాఖ 2026వ సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి స్థితిగతులపై ఈ సర్వేను చేపట్టిందని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన పట్టణాలు, గ్రామాలలో మొదట సాధారణ వివరాలు సేకరిస్తామని, అనంతరం మొబైల్ ట్యాబ్ ద్వారా కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి మూడు నెలల పాటు నెలకు ఒకసారి పూర్తి సర్వే చేసి వివరాలు నమోదు చేస్తామని వివరించారు. ఇందులో విద్య, ఉద్యోగం, రోజువారీ కూలీల పని గంటలు, మహిళల స్వయం ఉపాధితో పాటు ఆన్లైన్ ఆర్డర్స్ లో పనిచేసే వ్యక్తుల విషయాలను సక్రమంగా నమోదు చేసుకుంటామని వెల్లడించారు. కేంద్ర గణాంక శాఖ నిర్వహించే ఈ సర్వే నిరంతర ప్రక్రియ అని, ప్రజలందరూ గణాంక శాఖ అధికారులకు పూర్తి సమాచారం అందించి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాడి మోనిక సంపత్ యాదవ్, ఉప సర్పంచ్ పంబాల రాజు, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్ కనకలక్ష్మి, ఏ ఎన్ ఎం రాజేశ్వరి, ఆశా వర్కర్ లలిత పాల్గొన్నారు.



మెట్‌పల్లి వార్త

వ్యాధుల నియంత్రణకు చర్యలు

-ఎంపిడివో రామకృష్ణ

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలంలో వెక్టర్ జనిత వ్యాధుల నివారణ,నియంత్రణ కు ప్రతీ ఒక్కరు చర్యలు తీసుకోవాలని ఎంపిడివో రామకృష్ణ అన్నారు.మండలంలో డెంగ్యూ,మలేరియా,చికున్‌గున్యా వంటి వెక్టర్ జనిత వ్యాధుల నివారణ,నియంత్రణ చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ఎంపిడివో రామకృష్ణ అధ్యక్షతన,మండల వైద్యాధికారి డా.ఎల్లాల అంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం సమన్వయ సమావేశం నిర్వహించబడింది.సమావేశంలో భాగంగా ఎంపిడివో రామకృష్ణ మాట్లాడుతూ.. గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో దోమల పెరుగుదలకు అనుకూలంగా ఉన్న నిల్వ నీటి వనరులను గుర్తించి వెంటనే తొలగించాలనిసూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.మండల వైద్యాధికారి డా. అంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. డెంగ్యూ నివారణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని,జ్వరం లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వేలు నిర్వహించి జ్వర బాధితులను గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎంపిఓ ప్రదీప్ మాట్లాడుతూ..గ్రామ పంచాయతీలు పారిశుద్ధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించి, చెత్త తొలగింపు,మురుగు కాలువల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.అనంతరం వెక్టర్ జనిత వ్యాధుల నివారణకు సంబంధించి వివిధ శాఖల మధ్య సమన్వయంతో పనిచేసి మండలాన్ని వ్యాధి రహితంగా ఉంచేందుకు కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు.ఈకార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి విలాయత్ బేగ్,హెల్త్ ఎడ్యుకేటర్ రమేష్, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

పగిలిన భగీరథ పైప్....

-మంచినీరు వృధా

చందుర్తి,/ ప్రభాతవార్త



చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి నీరు వృధాగా పోతుంది.మూడు రోజులుగా పైప్ లైన్ పగలడంతో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడింది.దీంతో గ్రామపంచాయతీ వారు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు.తాగునీటి సమస్య తీర్చేందుకు ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పైప్ లైన్లు పగిలిన సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.

మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలి

మహిళ భద్రతపై షీ టీం అవగాహన

గంభీరావుపేట, ప్రభాతవార్త:

మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్న నిర్భయంగా ఫిర్యాదు చేయాలని జిల్లా షీ టీం ఏఎస్ఐలు ప్రమీల, రవి లు పిలుపునిచ్చారు, మహిళల భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు గురువారం గంభీరావుపేట మండలం ముచ్చర్ల లింగన్నపేట గ్రామాలలోని పని ప్రదేశమైనా ఉపాధి హామీ పనుల వద్ద మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. లైంగిక వేధింపుల నివారణ, మహిళా జట్టాలపై అవగాహన కల్పించారు. ఎలాంటి వేధింపులకు గురైనా నిర్భయంగా జిల్లా షీ టీమ్ హెల్ప్‌లైన్ నంబర్ 87126 56425కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు అందిన వెంటనే



నిందితులపై కఠిన చర్యలు తీసుకొని వివరాలు అందించిన వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ లతోపాటు సిబ్బంది శ్రీనివాస్, ప్రియాంక, శ్రీలత పాల్గొన్నారు.

తెర్లుమద్దిలో కూరగాయల మార్కెట్ ప్రారంభం

ముస్తాబాద్ ప్రభాత వార్త:



తెర్లుమద్ది గ్రామములో గ్రామ పంచాయతీ నిధులతో సుమారు 2 లక్షల వ్యయంతో నిర్మించిన రోజువారీ కూరగాయల మార్కెట్ ను గ్రామ సర్పంచ్ బైతి దుర్గమ్మ గురువారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.గ్రామ ప్రజలకు నాణ్యమైన కూరగాయలు అందుబాటులో ఉండేలా ఈ మార్కెట్ ను ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.గ్రామములో పండించే కాయగూరలను నేరుగా ఈ మార్కెట్ లో విక్రయించుకునే అవకాశం కలగడం పట్ల గ్రామ రైతులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమములో గ్రామ కార్యదర్శి సౌజన్య,వార్డు సభ్యులు బద్దరాములు, చిర్రం మహేష్,నేతెట్ల రమాదేవి,కొమ్మేట రాజు,కొమ్మేట రాజా లింగయ్య,అంతడుపుల మంజుల దేవయ్య,కొండం విష్ణు,జంపెల్లి తిరుపతి,గోక దివ్య స్వామి,మామిండ్ల కనుకవ్వా,శ్రీనివాస్ లు తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం ఆధ్వర్యంలోపోచమ్మ బోనాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని అనంతారం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలోపోచమ్మ బోనాలను గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.మహిళలు నెత్తిన బోనాలతో డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా బయలుదేరగా,యువకులు కేరింతలు కొడుతూ వేడుకలకు ఉత్సాహాన్ని తీసుకొచ్చారు.శివ శక్తుల పూనకాల నడుమ గ్రామదేవత పోచమ్మ ఆలయానికి చేరుకున్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి,నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని,ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు.యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బోనాల వేడుకల్లో గ్రామ ప్రజలు,మహిళలు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలను చాటుకున్నారు

క్రీడలతో మానసిక ఉల్లాసంటీపీసీసీ సీనియర్

అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం

గంభీరావుపేట, ప్రభాతవార్త

:క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం అన్నారు. గురువారం సాయంత్రం గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ప్రాంగణంలో క్రికెట్ ప్రాక్టిస్ నెట్ ను ప్రారంభించారు. క్రీడాకారులకు సంబంధించి ఏవైనా అవసరం ఉండి తన దృష్టికి తీసుకు వచ్చినట్లయితే ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. మండల స్థాయిలో కెసిఆర్ క్రికెట్ కిట్ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన టైటాన్ క్రికెట్ జట్టు క్రికెట్ ప్రాక్టీస్ నెట్టును ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు హమీద్ లతోపాటు పలువురు నాయకులు క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు

లైంగిక వేధింపులకు పాల్పడిన నిందితుడికి నాలుగేళ్లు జైలు శిక్ష

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన (పోక్సో) కేసులో నిందుతుడికి నాలుగేళ్ల జైలు శిక్ష, 2 వేల జరిమానా విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు ప్రధాన న్యాయమూర్తి రాధికా జైస్వాల్ గురువారం తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక గ్రామానికి చెందిన మైనర్ బాలికలను అదే గ్రామానికి చెందిన శివరాత్రి శ్రీనివాస్ అనే వ్యక్తి మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. అట్టి విషయం లో బాధితురాలి తల్లి ఫిర్యాదు మెరకు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి అప్పటి ఎస్ ఐ మహేష్ దర్యాప్తు అనంతరం నిందితుడిని రిమాండ్ కి తరలించి, అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసినట్లు తెలిపారు. కోర్టు విచారణలో భాగంగా అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, సి ఎం ఎస్ కానిస్టేబుల్ నవీన్, పొక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల కోర్టులో 8 మంది సాక్షులను ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు. ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజినీకాంత్ వాదించగా, శాస్త్రీయ ఆధారాలు, సాక్షులను పరిశీలించిన న్యాయమూర్తి నేరము రుజువు కావడంతో నిందితుడైన శివరాత్రి శ్రీనివాస్ కు నాలుగేళ్ల జైలు శిక్ష, మరియు 2 వేల జరిమాన విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు పేర్కొన్నారు. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని, శిక్షల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు. పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ సమన్వయంతో వ్యూహాత్మకంగా న్యాయ విచారణ, న్యాయ నిరూపణ నిర్వహించి నిందితులకు తప్పనిసరిగా శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటారని వివరించారు. కేసులో పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన అదనపు ఎస్పీ చంద్రయ్య, అప్పటి ఎస్ఐ మహేష్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజినీకాంత్, స్థానిక ఎస్.ఐ శ్రీకాంత్, కోర్టు మానిటర్నిగ్ ఎస్.ఐ రవీందర్ నాయుడు, కోర్టు కానిస్టేబుల్ శంకర్ , శ్రీనివాస్, సిఎంఎస్ కానిస్టేబుల్ నవీన్, పొక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల లను జిల్లా ఎస్పీ అభినందించారు

తెలంగాణ అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజన్ సర్కారు రావాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలంటే డబల్ ఇంజిన్ సర్కారు రావాలనీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కొమురయ్య అన్నారు. అభివృద్ధి సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పేర్కొన్నారు . మోదీ 12ఏళ్ల పాలన విజయోత్సవ వేడుకల్లో భాగంగా బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో వాసవి కల్యాణ మండపంలో విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రధాని మోదీ 12 ఏళ్ల పాలన ఆదర్శ పాలన, మచ్చ లేని పాలన కొనసాగుతుందన్నారు .మోదీ ప్రధాని అయిన తర్వాత అన్ని రంగాలను అభివృద్ధి చేశారని తెలిపారు. 2047 కల్లా వికసిత్ ప్రపంచంలోనే మన దేశాన్ని ఆర్థికంగా మొదటి స్థానంలోకి తీసుకు రావాలని మోదీ సంకల్పం అన్నారు .2014 లో మోదీ ప్రధానిగా ఎన్నికైన రోజు భారతదేశం ఆర్థికంగా వరల్డ్ లో 18వ స్థానంలో ఉందన్నారు. మోదీ విజన్ తో ఇప్పుడు 3 వ స్థానానికి తీసుకువచ్చారన్నారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా మన రక్షణ శాఖ బలం ఏంటో ప్రపంచానికి తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా మీడియా ఇన్చార్జ్ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కరీంనగర్ డిప్యూటీ మేయర్ సునీల్ రావు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చెన్నమనేని వికాసరావు, జిల్లా ఇన్చార్జ్ గంగాడి మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు పొన్నాల తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ , బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రం మహేష్, గరిపెల్లి ప్రభాకర్, రాష్ట్ర దళిత మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్ ,జిల్లా ఉపాధ్యక్షులు బర్కం లక్ష్మి నవీన్ , జిల్లా కోశాధికారి ఆసాని రామలింగారెడ్డి ,జిల్లా ఆఫీస్ ఇంచార్జ్ భాగయ్య, జిల్లా కార్యదర్శి దుర్గారెడ్డి సెన్సార్ బోర్డు మెంబర్ వైశాలి , సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

సిరిసిల్ల వార్త

వల్లంపట్లలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని వల్లంపట్ల,పెద్దలింగాపూర్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు గురువారం పాఠ్యపుస్తకాల పంపిణీ చేశారు.గ్రామ సర్పంచ్ లు నేరెళ్ల విజయ్,గన్నారం వసంత చేతుల మీదుగా పాఠ్య పుస్తకాలు ఆందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా కృషి చేయాలన్నారు.విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యశించి పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ వంశీ,వెంకట నర్సింహారెడ్డి,సుధాకర్ రెడ్డి,రమేష్,ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్,శ్రీనివాస్,బోయిని తిరుపతి,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఫుడ్ పాయిజన్ బాధితులను పరామర్శించిన కేటీఆర్ హరీష్ రావు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం కేసీఆర్ నగర్ లో పానీ పూరి తిని ఫుడ్ పాయిజన్ గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను గురువారం స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పరామర్శించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితులను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని సూచించారు. పరామర్శలో వీరి వెంట మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ ,తుల ఉమా, తోట ఆగయ్య , జిందం చక్రపాణి , బొల్లి రామ్మోహన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

నేడు జాబ్ మేళా

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని వికాస్ డిగ్రీ కాలేజ్ సౌజన్యంతో మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ జగన్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ వికాస్ డిగ్రీ కాలేజ్ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 10 ఎం ఎన్ సి , నాన్ ఎం ఎన్ సి కంపెనీలతో ఐటీ కంపెనీలతో జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వికాస్ డిగ్రీ కళాశాలలో ఉదయం తొమ్మిది గంటల నుండి రెండు గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు . నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినం చేసుకోవాలని తెలిపారు

తాటిచెట్టు పైనుండి జారిపడి గీతా కార్మికుడికి తీవ్ర గాయాలు

ముస్తాబాద్ ప్రభాత వార్త:

తాటి చెట్టు పై నుండి జారి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన ముస్తాబాద్ మండలం చికోడ్ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది.గీత కార్మికులు తెలిపిన సమాచారం ప్రకారం చికోడ్ గ్రామానికి చెందిన గున్నాల కృష్ణగౌడ్ రోజు మాదిరిగా శుక్రవారం సాయంత్రం చెట్లు గీయడానికి వెళ్లి తాటి చెట్టు పై నుండి అకస్మాత్తుగా కింద పడ్డాడు.తీవ్ర గాయాలతో వున్నకృష్ణ గౌడ్ ను ముస్తా బాద్ లోని ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు.కృష్ణ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించాలని గీత కార్మికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

సమిష్టి కృషితోనే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యం

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

ఐఎంఏ జగిత్యాల ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ 3కే రన్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాదకద్రవ్యాల వ్యసనం యువత భవిష్యత్తును, సమాజ శ్రేయస్సును తీవ్రంగా దెబ్బతీస్తున్న నేపథ్యంలో వాటి నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన నిర్వహించనున్న యాంటీ డ్రగ్స్ 3కే రన్" పోస్టర్‌ను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన అనేది ఒక్క శాఖ లేదా సంస్థ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని అన్ని వర్గాల సమిష్టి కృషితోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని అన్నారు.మాదకద్రవ్యాల నిర్మూలన జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశమని, ఈ దిశగా ఐఎంఏ జగిత్యాల చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు, ముఖ్యంగా యువత పెద్ద సంఖ్యలో యాంటీ డ్రగ్స్ 3కే రన్‌లో పాల్గొని మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు." అనే నినాదంతో నిర్వహించనున్న ఈ యాంటీ డ్రగ్స్ 3కే రన్ యువతలో ఆరోగ్యకర జీవనశైలిపై చైతన్యం కల్పించడంతో పాటు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై విస్తృత అవగాహన పెంపొందించనుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ జగిత్యాల అధ్యక్షులు డా. గుడూరి హేమంత్, కార్యదర్శి డా. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డా. కోటగిరి సుధీర్ కుమార్, డా. గడ్డం వేణుగోపాల్ రెడ్డి, చింతా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలయ్య కుంట చెరువుకు హద్దులు నిర్ణయించండి

-తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన సర్పంచ్, గ్రామస్తులు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం దబ్బు తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ సురకంటి లావణ్య ముత్యం రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు చెరువు పరిరక్షణ కోసం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. దబ్బు తిమ్మాయపల్లి గ్రామ పరిధిలోని రాంసాగర్ రెవెన్యూ శివారులో గల తిరుమలయ్య కుంట చెరువు (సర్వే నంబర్52) భూమి అన్యాక్రాంతం కాకుండా గ్రామస్థులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. అయితే చెరువు అసలు విస్తీర్ణం, సరిహద్దులపై స్పష్టత కోసం సంబంధిత అధికారులు సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించాలని కోరారు. చెరువుల పరిరక్షణ గ్రామాభివృద్ధికి, భూగర్భ జలాల సంరక్షణకు ఎంతో అవసరమని పేర్కొంటూ, వెంటనే సర్వే చేపట్టి చెరువు భూమిని రక్షించే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దబ్బు తిమ్మాయపల్లి సర్పంచ్ సురకంటి లావణ్య, మాజీ ఎంపీటీసీ దబ్బు జగన్ మోహన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ముత్యం రెడ్డి, గండి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో దోపిడీని అరికట్టాలి

ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ మల్యాల రాకేష్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించని ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డి ఈ ఓ ఆఫీస్ ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తూ పేద బడుగు బలహీన విద్యార్థులను అన్యాయానికి గురి చేస్తుందని. అంతేకాకుండా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న డీఈవో, ఎంఈఓ, లేని కారణంగా ఉన్న ఇన్చార్జి డీఈవో లు కనీసం పట్టించుకోకుండా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు వత్తాసు పలకడం చాలా బాధాకరమని అన్నారు. పాఠ్యపుస్తకాలను పాఠశాలలో అమ్ముతూ విద్యను పూర్తిగా వ్యాపారంగా మారుస్తున్నప్పటికీ అధికారులు స్వయంగా రాష్ట్ర ప్రభుత్వమే మొద్దు నిద్ర వహిస్తుందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా డీఈవో మరియు టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నందువల్ల ఎంతో మంది విద్యార్థులు అన్యాయానికి గురవుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సంబంధిత పోస్టులను భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే కుట్ర చేస్తుందని తెలిపారు నిర్ణయాలను వెనక్కి తీసుకొని ప్రభుత్వ పాఠశాలలను సాంఘిక సంక్షేమ హాస్టల్ లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచి హాస్టల్లకు పక్కా భవనాలను నిర్మించాలన్నారు. అలాగే ఎన్ఈపి 2020 తక్షణమే అమలు చేయాలని, అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకుని వాటి గుర్తింపును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్, నగర కార్యదర్శి రాపాక నిఖిల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజు, మారుతి కార్యకర్తలు ప్రణీత్ అజయ్ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

పోలాసలో 'ప్రథమ్ పాలేప్ ఇలైబ్రరీ' ప్రారంభం

గ్రంథాలయాలు జ్ఞాన సముపార్జన కేంద్రాలు

ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ పోలాస గ్రామంలో విద్యాభివృద్ధికి సరికొత్త బాటలు పడ్డాయి. గ్రామానికి చెందిన పాలేపు హనుమంత్ రావు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఖిప్రథమ్ పాలేప్ ఇలైబ్రరీఖి ని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్ తో కలిసి గురువారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రంథాలయాలు జ్ఞాన సముపార్జన కేంద్రాలని,మారుతున్న సాంకేతిక కాలంలో ఇలైబ్రరీల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు.విద్యార్థులు,యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ,అత్యధిక సమయాన్ని లైబ్రరీలలో గడుపుతూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు.పోలాస గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల యువత ఈ డిజిటల్ విద్యా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే జగిత్యాల జిల్లా కేంద్రంలో ఒక కోటి రూపాయల భారీ వ్యయంతో నిర్మించిన అత్యాధునిక గ్రంథాలయ భవనం సిద్ధంగా ఉందని,త్వరలోనే దానిని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెల్లడించారు.గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి అధునాతన ఇలైబ్రరీని ఏర్పాటు చేయడం పట్ల స్థాని కులు హర్షం వ్యక్తం చేశారు.ఈ విద్యా మహోత్సవ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మిల్కురి శంకర్,డాక్టర్ జయదీప్, ఉప సర్పంచ్ తిరుపతి,పీఏసీఎస్ చైర్మన్ సందీప్ రావు,ఆలయ చైర్మన్ భారతపు భూమన్న, ప్రముఖులు బాల ముకుందం,నక్కల రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ చిర్ర నరేష్,ఏఎంసీ డైరెక్టర్ జయరాం,సురేష్, గంగరాజు,నోముల శేఖర్ రెడ్డి, బోనగిరి నారాయణ,హరీష్,రామ్ శంకర్ తదితర ప్రజాప్రతినిధులు,రాజకీయ నాయకులు,యువకులు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



ఆదర్శంగా నిలిచిన నరసింహుల పల్లె గ్రామం సర్పంచ్

ప్రభుత్వ పాఠశాలలోనే తన కుమార్తెకు అడ్మిషన్

ఒక్క రోజే 16 మంది విద్యార్థుల అడ్మిషన్లు

బీర్‌పూర్ ప్రభాత వార్త:





జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని నరసింహులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రభుత్వ విద్యా బలోపేతానికి, ఉపాధ్యాయుల నిరంతర కృషికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. పాఠశాలలో విద్యా ప్రమాణాలను పెంచడం, ప్రైవేటుకు దీటుగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఇక్కడి ఉపాధ్యాయ బృందం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. బడి ఈడు పిల్లలను గుర్తించి, ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న వసతులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధనా పద్ధతులను తల్లిదండ్రులకు వివరించడంలో వారు నిరంతరం శ్రమిస్తున్నారు. ఉపాధ్యాయుల క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమాల ఫలితంగా పాఠశాలలో అడ్మిషన్లు భారీగా పెరుగుతున్నాయి. ఇందులో భాగంగానే తాజాగా ఒకే రోజు ఏకంగా 16 మంది విద్యార్థులు నరసింహులపల్లి పాఠశాల లో వివిధ తరగతుల్లో అడ్మిషన్లు పొందడం విశేషం.మరోవైపు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో ప్రజాప్రతినిధులు ముందుండాలని నరసింహులపల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి సృజన సుషిన్ నిరూపించారు. ఆమె తన కుమార్తెను నరసింహులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోనే 7వ తరగతిలో చేర్పించి గ్రామ ప్రజలందరికీ ఆదర్శంగా నిలిచారు. సర్పంచ్ స్వయంగా తన బిడ్డను ప్రభుత్వ బడికి పంపించడం పట్ల గ్రామస్థులు, విద్యాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య అందాలనే లక్ష్యంతో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా బడిని తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల కృషిని, అలాగే నూతనంగా చేరిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం మరియు గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు.

ఇండియన్ ఆర్మీ అగ్నివీర్‌కు ఎంపిక కాబడిన మా ఆణిముత్యం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల లోని ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి, చి. ముప్పట్ల చరణ్ రాజు, ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతూనే, అగ్ని వీర్ కు అప్లై చేసుకుని దానికి సంబంధించిన నైపుణ్యాలను కళాశాల అధ్యాపకులు మరియు యజ్ఞ డిఫెన్స్ శ్రీకాంత్ ద్వారా పెంపొందించుకుంటూ, మొన్న జరిగిన సెలక్షన్స్ లో ఇండియన్ ఆర్మీ అగ్నివీర్ (జీడి) కు సెలెక్ట్ కావడం జరిగింది. ఈ అబ్బాయి ఈనెల 21వ తారీకు నుండి మహారాష్ట్రలోని అహ్మద్నగర్ సెంటర్లో ఆరు నెలలపాటు ట్రైనింగ్ తీసుకోవడం జరుగుతుంది. తదుపరి ఇండియన్ ఆర్మీ లోకి పోస్టింగ్ ఇవ్వడం జరుగుతుంది. ఈ సందర్భంగా అబ్బాయిని కళాశాల ప్రిన్సిపల్ , డి. నాగభూషణం అధ్యాపకులు శ్రీహరి, స్వప్న, కృష్ణమోహన్ తదితరులు అభినందిస్తూ ... శాలువాతో సన్మానించడం జరిగింది.

కాంగ్రెస్ లో చేరిన యువకులు, బిజెపి పార్టీయే కాదు...

వారందరూ ట్రాక్టర్ ఓనర్స్, డ్రైవర్లు బీజేపీ మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి..

మానకొండూర్, ప్రభాతవార్త:

మండలంలోని లింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు బిజెపి పార్టీ కాదని, వారికి మా పార్టీలో ఎలాంటి సభ్యత్వం లేదని మానకొండూరు మండల బిజెపి అధ్యక్షుడు కంది రాజిరెడ్డి ఒక ప్రకటన ద్వారా గురువారం తెలిపారు. మండలంలోని లింగాపూర్ గ్రామ బిజెపి కార్యకర్తలు సుమారు 40 మంది కాంగ్రెస్ పార్టీలో చేరాలని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేట న్నారు. లింగాపూర్ గ్రామంలోని యువకులు ఏ పార్టీ కి చెందినవారు కూడా తెలియకుండా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ఆ పార్టీ నేతలు స్థానిక ఎమ్మెల్యేను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఏ ఒక్క యువకుడికి బిజెపి పార్టీలో సభ్యత్వం లేదని, ఏ ఒక్క పార్టీ కార్యక్రమంలో వాళ్ళు పాల్గొన్నలేదన్నారు. అలాంటప్పుడు వారు బిజెపి కార్యకర్తలు ఎలా అవుతారని విమర్శించారు. అత్యంత హాస్యాస్పదమైన విషయం ఏమిటంటే కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితులై బిజెపి కార్యకర్తలు పార్టీలో చేరారని చెప్పుకోవడం వాళ్ల దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు.



మానకొండూరు మండలంలో ఎమ్మెల్యే ఏమి అభివృద్ధి చేశారు ఒక్క రోడ్డు అయినా వేశారా ? ఏ రోడ్డు కోసం అయితే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కవ్వంపల్లి సత్యనారాయణ నేటి ఎమ్మెల్యే పాదయాత్ర చేశారో ఆ రోడ్డును పూర్తి చేశారా? అని ప్రశ్నించారు. మానకొండూరు నుండి లింగాపూర్, వెల్ది, వేగురుపల్లి వరకు ఆ రోడ్డు అత్యంత దారుణమైన స్థితిలో ఉంది అయినా అదే ప్రాంతంలో ఉన్నటువంటి యువకులు అభివృద్ధి పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు అని చెప్పుకోవడం మీ మూర్ఖత్వానికి నిదర్శనం అన్నారు. ఒక్కసారి ఎమ్మెల్యే మానకొండూరు నుండి వేగురుపల్లి వరకు అదే రోడ్ వెంబడి వెళ్తే వారికి ఆ రోడ్డు పరిస్థితి అక్కడి ప్రజలు పడుతున్నటువంటి ఇబ్బందులు తెలుస్తాయన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వం కూడ మానకొండూర్ అభివృద్ధిని పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. .వేగురుపల్లి లో మానేరు వాగుపైన నిర్మించిన బ్రిడ్జి ఆ రోడ్డు ఇంతవరకు 12 ఏళ్ళు అవుతుంది అయిన పట్టించుకునే నాధుడు లేడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారంత ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు, వాళ్ళ సభ్యులు. ఇసుక ట్రాన్స్పోర్ట్ చేసే వ్యక్తులు. వాళ్ళు కూడా వాళ్ళ సొంత అవసరాల కోసమే కాంగ్రెస్ లో చేరారని తెలిపారు. మానకొండూరు నియోజకవర్గం లో ఎదుగుతున్నటువంటి భాజపాను నిలవరించడం కోసమే ఇలాంటి తప్పుడు చేస్తున్నారు. కుట్ర పూరితంగానే గానే బీజేపీ ఎదుగుదలను ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడుతున్న డ్రామా ఇదంతా. దమ్ముంటే మండలంలోని లింగాపూర్ లోని యువకుల్లో ఎంతమందికి బిజెపి పార్టీలో ప్రాథమిక సభ్యత్వం ఉందో నిరూపించారలి లేదంటే మానకొండూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ నేతలు తప్పు ఒప్పుకొని, క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

ఘనంగా సహిత విద్యా దినోత్సవం..

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

తిమ్మాపూర్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్ యం డి కాలనీ భవిత కేంద్రం ఐ ఈ ఆర్పీ రాపర్తి గణేష్ ఆధ్వర్యంలో గురువారం ప్రొఫెసర్ జయ శంకర్ బడి బాట కార్యక్రమం, సహిత విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భవిత కేంద్రంలో నూతంగా ఇద్దరు పిల్లలను నమోదు చేశారు.ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సామినోజ్ మాట్లాడుతూ దివ్యాంగ పిల్లల అభివృద్ధి లో భవిత కేంద్రాల పాత్ర చాలా విలు వైనదని అన్నారు. కార్యక్రమంలో యం ఈ ఓ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, సీఆర్పీ శ్రీనివాస్, ఐ ఈ ఆర్పీ గణేష్, విద్యార్థుల తల్లీ దండ్రులు తదితరులు పాల్గొన్నారు.



మహిళలు, చిన్నారుల కేసుల దర్యాప్తులో వేగం పెంచండి

కమిషనరేట్ పోలీసు అధికారులతో సీపీ వీడియో కాన్ఫరెన్స్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

కమిషనరేట్ పరిధిలో పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించి, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశించారు. గురువారం కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో సీపీ అధ్యక్షతన కమిషనరేట్ అధికారులతో సుదీర్ఘ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనరేట్ పరిధిలోని ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, ఎస్హెచ్వోలు, విభాగాధిపతులు పాల్గొని తమ పరిధిలోని కేసుల పురోగతిని వివరించారు.ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు, పోక్సో , ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ, మరియు తీవ్రమైన నేరాల దర్యాప్తును వేగవంతం చేయాలన్నారు. నేరస్థులకు త్వరితగతిన శిక్ష పడేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రౌడీ షీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, చట్టవ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కమిషనరేట్ పరిధిలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేకంగా చర్చించారు. ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్లను గుర్తించి, పటిష్టమైన ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షా సమా వేశంలో కమిషనరేట్కు చెందిన పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గుడిసెలు లేని గ్రామాలే సర్కారు లక్ష్యం :

ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

పూరి గుడిసెలు లేని గ్రామాలుగా పంచాయతీలను తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం ఎల్ఎండీ కాలనీలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం(ప్రజాభవన్)లో తిమ్మాపూర్, మానకొండూర్, గన్నేరువరం మండలాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధాదారులకు మంజూరు పత్రాలను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనా రాయణ మాట్లాడుతూ గ్రామాల్లో పూరి గుడిసెలు, శిథిలావస్థలో ఉన్న నివాసాలు లేకుండా పంచాయతీలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.అర్హులైన ప్రతి కుటుంబానికి పారదర్శకంగా ఇళ్ల మంజూరు జరుగుతోందని, లబ్ధిదారులు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యమైన ఇళ్లను నిర్మించుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి వివక్షకు తావు లేదని, అందరినీ అక్కున చేర్చుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి భద్రత, ఆత్మవిశ్వాసం, సామాజిక గౌరవాన్ని కల్పిస్తుందని పేర్కొన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో కొందరు ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం లేదని, ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేమని తప్పుకుంటే వాటిని అర్హులైన మిగితా వారికి మంజూరు చేస్తామన్నారు. ఈ మూడు మండలాల్లో మొదటి విడుతలో మంజూరై ఇళ్ల నిర్మాణాలు చేపట్టని లబ్ధిదారులను తొలగిస్తూ మిగితా అర్హులకు ఇప్పుడు ఇస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. త్వరలోనే రెండో విడుత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితా వెల్లడవుతుందని ఆయన చెప్పారు. ఇళ్లు రాలేదని ఎవరూ చింతించవద్దని, అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్, గన్నేరువరం, మానకొండూర్ ఎంపీడీవోలు మల్లోత్తా, శ్రీనివాస్ రెడ్డి, వీవీ వరలక్షి మ్మ, తిమ్మాపూర్ తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బండారి రమేశ్, బొడ్డు సునిల్,మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, చింతల లక్ష్మారెడ్డి, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి,మాతంగి అనిల్, బుర్ర తిరుపతి గౌడ్, పొన్నాల సంపత్, కె.ఎల్లారెడ్డితోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు పాల్గొన్నారు.





స్కాలర్‌షిప్‌కు ఎంపికైన పారమిత విద్యార్థి

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఖిసెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ అండ్ ట్రైనింగ్ఖి (సి. సి. ఆర్. టి.) ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "కల్చరల్ టాలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్ స్కీమ్ (202526)" కు



కరీంనగర్ పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి కిట్ల చరణ్ ఎంపికయ్యాడని పాఠశాల డైరెక్టర్ రష్మిత ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. దక్షి ణ భారతదేశం మొత్తం మీద కేవలం నలుగురు (4) విద్యార్థులు మాత్రమే ఈ స్కాలర్‌షిప్‌కు ఎంపికవగా, తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైన ఏకైక విద్యార్థిగా కిట్ల చరణ్ ఘనత సాధించాడనీ పేర్కొన్నారు. ఈ ఎంపికలో భాగంగా చరణ్‌కు అతని డిగ్రీ (గ్రాడ్యుయేషన్) పూర్తయ్యే వరకు ప్రతీ సంవత్సరం జాతీయ స్థాయి స్కాలర్‌షిప్ అందుతుందని తెలిపారు. జాతీయ స్థాయిలో ప్రతిభ చాటి పాఠశాలకే కాకుండా రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన కిట్ల చరణ్ ను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రష్మిత, వినోద్ రావు, వి. యు. ఎమ్. ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయకర్తలు రబీంద్ర పాత్రో, భవానీ, నిఖిత,సంగీత ఉపాధ్యాయుడు జితుమణి శర్మలు అభినందించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు.

టెండర్లలో కుంభకోణం జరిగింది...

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల విద్యార్థులకు కావలసిన పుస్తకాలు,బూట్లు,నూనె, ప్లేట్లు వంటి వస్తువుల సరఫరా కోసం దాదాపు 2,000 కోట్ల రూపాయల విలువైన టెండర్లుపిలిచిందనీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.ఈ టెండర్ల ప్రక్రియను ముందుగానే (ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ ద్వారా) అంతా సిద్ధం చేసుకొని పిలిచినట్లు స్పష్టంగా అర్థమవుతోందని ఆరోపించారు.గురువారం కరీంనగర్ పట్టణంలోని హోటల్ తారక్ లో ఆయన ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు..అత్యంత పేద వర్గాలకు చెందిన విద్యార్థుల బడ్జెట్‌కు సంబంధించిన ఈ టెండర్లలో భారీ కుంభకోణం జరిగిందన్నారు.బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ లు ఆధారాలతో ఆరోపించారని ఈశ్వర్ గుర్తుచేశారు.ఈ ఆరోపణలలో నిజానిజాలు ఏంటో నిరూపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, సంబంధిత మంత్రులపై, ముఖ్యమంత్రిపై ఉందని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలే కాదు, ఒక సామాన్య పౌరుడు ప్రశ్నించినా సమాధానం చెప్పడం ప్రభుత్వ కనీస బాధ్యత అని అన్నారు.హరీష్ రావు ఈ కుంభకోణంపై ప్రశ్నించగానే ముఖ్యమంత్రితో సహా మంత్రులంతా ఉలిక్కిపడుతున్నారని, సమాధానం చెప్పడానికి జంకుతున్నారని విమర్శించారు.ఒకవేళ ఈ టెండర్లలో ఎలాంటి తప్పులు జరగలేదని ప్రభుత్వం భావిస్తే, దీనిపై ఖిసిటఖి ద్వారా గానీ లేదా రిటైర్డ్ జడ్జితో గానీ సంస్థాగతంగా విచారణ జరిపించి నిజాయితీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, సర్దార్ రవిందర్ సింగ్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణారావు గారు, పిఏసిఎస్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డిలు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికులు చేస్తున్న రిలే దీక్షలు..

జమ్మికుంటలో మద్దతు తెలిపిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎంప్లాయిస్ !! వర్కర్స్ యూనియన్ (సి.ఐ.టి.యు) ఆదేశానుసారం మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు, జమ్మికుంట అధ్యక్షులు కొలుగురి తిరుపతిల ఆధ్వర్యంలో రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ అండ్ యూనియన్ ఇచ్చిన రెండు రోజుల రిలే నిరహార దీక్షల పిలుపు మేరకు గురువారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపల్ కార్యాలయల ముందు నిరహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికులకు 2వ పిఆర్సి ప్రకటించి కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి కేటగిరి వేతనాలు అమలు చేయాలన్నారు. మున్సిపాల్ కార్మికులకు మొదటి ప్రాధాన్యతగా డబుల్ బెడ్రూమ్స్, ఇందిరమ్మ ఇల్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి మున్సిపాల్ కార్మికులకు మరణిస్తే దహనం ఖర్చులకు 30 వేల రూపాయలు ఇవ్వాలి మున్సిపాల్ కార్మికులకు ఒక్కపూట 8 గంటల పని విధానం అమలు చేయాలి. ప్రతి సంవత్సరం మున్సిపాల్లో పనిచేసే శానిటేషన్, వాటర్ వర్క్స్ హరితహారం, ఎలక్ట్రిషన్, డ్రైవర్లకు రక్షణ పరికరాలు అందజేయాలి.మున్సిపాల్ పరిధిలో పనిచేసే డ్రైవర్లకు, జవాన్లకు మిగతా వారి వలె డ్రైవర్స్ కేటగిరి వేతనం ఇవ్వాలి అని తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. జమ్మికుంట మున్సిపల్ కార్మికులు నిర్వహిస్తున్న రిలే నిరహార దీక్షలకు మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ కొలుగురి సురేష్, ఫిరోజ్, మంద రాజేష్, శంకర్, కార్మికులు శ్రీనివాస్, సంజీవ్ ప్రశాంత్, కుమార్, సరోజన, అన్నపూర్ణ, క్రాంతి కుమార్, రాజేశ్వరి, భాగ్యంలతో పాటు పలువురు పాల్గొన్నారు.



కాంప్లెక్స్ ఎరువుల ధరలకు రెక్కలు....

.రైతులపై పడుతున్న ఆర్థిక భారం.....

దిగులు చెందుతున్న రైతులు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

వర్షాభావ పరిస్థితులతో సాగుపై ఆందోళనతో ఉన్న అన్నదాతకు పెరుగుతున్న ఎరువుల ధరలు మరింత కృంగదీస్తున్నాయి. నెలరోజుల వ్యవధిలోనే రెండుసార్లు కాంప్లెక్స్ ఎలువుల ధరలు పెరగడం వల్ల అన్నదాతలను ఆవేదనకు గురిచేస్తుంది. కాంప్లెక్స్ ఎరువుల ధరలు ఏకంగా 50 కిలోల బస్తాకు రూ 300 నుంచి 550 వరకు పెరగడం రైతులను కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. ఒక్క యూరియా డిఏపి ధరలు మాత్రమే స్థిరంగా ఉన్నప్పటికీ మిశ్రమ ఎరువుల ధరలు ఆకాశానంటడం మూలిగే నక్క పైన తాటికాయపడ్డ చందంగా తయారయింది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై పక్షం రోజులవుతున్న ఇప్పటివరకు ఇంకా పూర్తిస్థాయిలో వర్షాలు పడలేదు. అయినప్పటికీ ముందస్తుగా ఎరువులు విత్తనాలు సమకూర్చుకునే పనిలో రైతన్నలు బిజీగా ఉన్నారు. మునుపెన్నడూ లేనంతగా ఈ ఏడాది నెలన్నర వ్యవధిలోనే రెండుసార్లు ఎరువుల ధరలు భారీగా పెరగడం అన్నదాతను ఆందోళనకు గురిచేస్తుంది. రైతులు అత్యధికంగా వినియోగించే 20:20:0:13 కాంప్లెక్స్ ఎరువు ధర గత నెల రోజుల కిందట 50 కిలోల బస్తాకు గరిష్ట ధర రూ 1450 ఉంది. ఒక్కసారిగా సీజన్ ప్రారంభంలోనే రూ 350 పెరిగింది. అంటే బస్తా ధర రూ 1800 కు పెరిగింది. రైతులు ఇంకా సేద్యం మొదలు పెట్టక ముందే మరో రూ350 పెంచారు. ఇప్పుడు దుకాణాల్లోకి కొత్తగా వచ్చే సరుకు బస్తా ధర రూ2150 కొనుగోలు చేసే పరిస్థితి ఏర్పడింది. అంటే నెలన్నర రోజుల వ్యవధిలోనే రూ 600 పెరగడం రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. కాంప్లెక్స్ ఎరువులు వాడే రైతులకు పెరిగిన ధరలు నడ్డి విరుస్తున్నాయి. పెరిగిన ధరలతో అన్నదాతలు దిగాలు చెందుతున్నారు. పెరిగిన ధరలను తగ్గించి అన్నదాతలను ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.



మల్లారెడ్డి పల్లి లో... సి సి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్.

వీణ వంక,ప్రభాత వార్త:

వీణవంక మండలము లో నీ మళ్ళా రెడ్డి పల్లి గ్రామంలో సి సి రోడ్డు పనులను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు కాగా గురువారం గ్రామ సర్పంచ్ కొలిపాక రజిత శ్రీనివాస్ వార్డు సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి న కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు గ్రామ స్థుల తరపున సర్పంచ్ కృత జ్ఞతలు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణంతో ప్రజల కు మెరుగైన సౌకరం రవాణా ఏర్పడుతుందని,ఇది గ్రామానిక్ ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆర్వం శ్రీనివాస్, వార్డు సభ్యులు కర్ర నాని,కొండల్ రెడ్డి,పెద్దలు,తిరుపతి తో గ్రామస్థులు పాల్గొన్నారు.



ప్రైవేట్ పాఠశాలల బస్ లను. ... అడ్డుకున్న బేతిగల్ గ్రామస్థులు.

వీణ వంక,ప్రభాత వార్త:

వీణవంక మండలము లో బేతిగల్ గ్రామములో గురువారం ప్రైవేట్ పాఠశాలల బస్ లు రావడంతో గ్రామ సర్పంచ్ చొప్పరి సారమ్మ సారయ్య గ్రామస్థులతో ఆ బస్సులను, గ్రామము లో కి పాఠశాల ల సిబ్బందిని తిరుగయనీయకుండా గ్రామము నుండి తరిమికొట్టారు.



జగ్గయ్యపల్లిలో ఘనంగా శ్రీ భూలక్ష్మీ,మహాలక్ష్మీ,నాభిశిల (బొడ్రాయి) పంచదశ ఉత్సవాలు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:..

గ్రామదేవతల ఆశీర్వాదంతో గ్రామం సుభిక్షంగా ఉండాలి.....మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్...జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలో గురువారం శ్రీ భూలక్ష్మీ,మహాలక్ష్మీ ,నాభిశిల (బొడ్రాయి) పంచదశ ఉత్సవాలు భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు నమర్పించారు. ఉత్సవాలకు హాజరైన మున్సిపల్ చైర్మన్ ను ఉత్సవ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అమ్మవార్లను కుటుంబ సమేతంగా పూజిస్తారని శ్రీభూలక్ష్మీ,మహాలక్ష్మీ ,నాభిశిల (బొడ్రాయి) అమ్మవార్ల ఆశీర్వాదంతో జగ్గయ్యపల్లి గ్రామ ప్రజలు, జమ్మికుంట పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో సిరిసంపదలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవార్లను వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ హేమలత వీరన్న,మాజీ సర్పంచ్ కనపర్తి వంశీధర్ రావు, మంద రాజేష్,శంకర్,అనిల్,శ్రీనివాస్, వినయ్,కమిటీ సభ్యులు భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీలకు... 45 కోట్లు మంజూరు..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల పరిధిలో రూ. 45 కోట్ల భారీ వ్యయంతో మురుగునీటి శుద్ధికరణ యంత్రాంగం మంజూరైంది. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ప్రత్యేక చొరవతో ఈ నిధులు విడుదలయ్యాయి. ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లను ఒప్పించి ఈ మహత్తర కార్యక్రమాన్ని సాధించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు సాయిని రవి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మొలుగూరి సదయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు ఒగ్గు రమేష్, ఎగిత అశోక్, కుతాడి తిరుపతి, పాతకాల అనిల్, మల్లన్న, చైర్మన్ ముద్దమల్ల రవి, యాట్ల అశోక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు లింగంపల్లి లింగారావు, నాగమల్ల అశోక్, పొనగంటి రవీందర్, పొనగంటి మధు, పోతుల శ్రీనివాస్, పాత ప్రసాద్ రెడ్డి, రాజ్ కుమార్, కమలాకర్, ప్రవీణ్, ప్రశాంత్ పాల్గొని సంబరాలు జరిపారు.

హుజూరాబాద్ వార్త

కదులాపూర్ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ సెక్షన్ ప్రారంభం

ప్రభాతవార్త,కమలాపూర్:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రీ ప్రైమరీ విద్యా విస్తరణలో భాగంగా కదులాపూర్ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ సెక్షన్ గురువారం ప్రారంభమైంది.కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్, ఎంఈఓ శ్రీధర్ తో, కలిసి రిబ్బన్ కట్ చేసి సెక్షన్‌ను ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా



పాల్గొన్న ఝాన్సీ రాణి రవీందర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ సెక్షన్లను ప్రారంభించడం ద్వారా చిన్నారులకు బలమైన విద్యా పునాది వేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతమవుతాయని అన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం కూడా అందిస్తున్నామని గుర్తుచేశారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ కృషికి సహకరించాలని కోరారు.గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ, ఏ ప్రభుత్వ పథకమైనా ప్రజల్లో చైతన్యం వచ్చినప్పుడే ఫలితం ఇస్తుందన్నారు. మన ఊరు, రాష్ట్రం, దేశం కోసం ప్రతి ఒక్కరం ఆలోచించి సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ పాఠశాలల మాయలో పడి అనవసరంగా డబ్బు ఖర్చు చేయొద్దని సూచించారు.ఎంఈఓ కే. శ్రీధర్ మాట్లాడుతూ:ప్రీ ప్రైమరీ విద్య చిన్నారుల మానసిక, శారీరక ఎదుగుదలకు ఎంతో దోహదపడుతుంది. ప్రభుత్వం ఇంత మంచి అవకాశం కల్పిస్తున్నప్పుడు మనమందరం సద్వినియోగం చేసుకోవాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పుడు మోలిక సదుపాయాలు, నాణ్యమైన విద్య, పోషకాహారం అన్నీ అందుబాటులో ఉన్నాయి. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లల భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలి" అని అన్నారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించారు. జడ్పీహెచ్ఎస్ బాయ్స్ కమలాపూర్ స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎం. శివ ప్రసాద్, మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ పుల్ల వనిత, వార్డు మెంబర్లు పుల్ల శ్రీనివాస్, జన్ను స్వప్న, పుర ప్రముఖులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ఇసుక వేలం పాట రద్దు.....

తిరిగి మళ్లీ నేడు వేలంపాట నిర్వహణ...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామ సమీపంలో ఇసుకను అక్రమంగా నిలువ చేసిన 120 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక డంపులను పోలీస్ శాఖ అధికారులు స్వాధీనం చేసుకొని రెవెన్యూ శాఖ అధికారులకు అప్పగించగా గురువారం రోజున మధ్యాహ్నం రెండు గంటలకు జమ్మికుంట తహసీల్దార్ కార్యాలయంలో వేలంపాటను ఇంచార్జి తహసిల్దార్ భాస్కర్ సమక్షంలో నిర్వహించారు. వేలం పాటలో ఇసుక డంపుకు సరైన వేలంపాట రాక పోవడంతో ఇంచార్జ్ తహసిల్దార్ వేలం పాటను రద్దుచేశారు. తిరిగి వేలంపాటను శుక్రవారం మధ్యాహ్నం 2:00 గంటలకు జమ్మికుంట తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఇన్చార్జి తహసిల్దార్ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో పాల్గొనేవారు శుక్రవారం మధ్యాహ్నం 1:00 గంటల వరకు రూ 50 వేలు ధరావత్తు సొమ్ము చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు.వేలం పాట దక్కించుకున్న వారు పూర్తి సొమ్ము నగదు రూపంలో చెల్లించాలని తెలిపారు. లేనియెడల ధరావత్తు సొమ్ము తిరిగి చెల్లించబడదని అన్నారు. వేలం పాటలో పాల్గొని వేలం దక్కని వారి ధరావత్తు సొమ్మును వేలం పాట అనంతరం తిరిగి ఇవ్వబడుతుందని తెలిపారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉండి ఉత్తమ పౌరులుగా ఎదగాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష

నషా ముక్త్ భారత్ సప్తాహ్ పోస్టర్ ఆవిష్కరణ



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: యువత రకరకాల చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తును అత్యంత సురక్షితంగా తీర్చిదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపునిచ్చారు. గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రత్యేక పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమంలో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, విభిన్న శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమాజాన్ని మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. జిల్లాలో నషా ముక్త్ భారత్ సప్తాహ్ కార్యక్రమాలను ఈ నెల 17వ తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వ్యసనానికి గురైన వారికి సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 14446 నేషనల్ డీ అడిక్షన్ హెల్ప్‌లైన్ సేవలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అవసరమైన వారు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి కాలిందిని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, సూపరింటెండెంట్ రాజయ్య, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ స్వర్ణలత, అరుణ, బ్లాక్ కోఆర్డినేటర్ హసీబ్, డీ అడిక్షన్ సెంటర్ కోఆర్డినేటర్ శ్యామల, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పాల్గొన్నారు.

నర్సరీల నమోదు చట్టం ప్రకారం రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమల శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలోని కూరగాయల నర్సరీ నిర్వాహకులు నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తూ ఆరోగ్యవంతమైన, తెగుళ్లు మరియు చీడ పీడల రహితమైన నారు మొక్కలను ఉత్పత్తి చేసి రైతులకు అందించాలని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమల శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ సూచించారు. గురువారం పెద్దపల్లి జిల్లాలోని పలు కూరగాయల నర్సరీలను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలలో ఉత్పత్తి చేస్తున్న కూరగాయల నారు మొక్కల నాణ్యత, నిర్వహణ విధానాలు, రైతులకు సరఫరా చేస్తున్న మొక్కల వివరాలను పరిశీలించారు. తెలంగాణ నర్సరీల నమోదు చట్టం 2017 ప్రకారం జిల్లాలోని అన్ని నర్సరీలు తమ లైసెన్సులను సకాలంలో పునరుద్ధరించుకోవాలని ఆదేశించారు. విత్తనాల కొనుగోలు, నారు ఉత్పత్తి, నిల్వలు, విక్రయాలు, రైతులకు సరఫరా చేసిన మొక్కల వివరాలకు సంబంధించిన రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. నిబంధనలను పాటించని నర్సరీలపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి మహేష్, ఉద్యాన విస్తరణ అధికారి రాము పాల్గొన్నారు.

మహిళల భద్రతకు షీ టీమ్ అండ

-సుల్తానాబాద్‌లో అవగాహన సదస్సు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మహిళల భద్రత,బాలల రక్షణ,సైబర్ నేరాల నివారణపై మహిళల్లో చైతన్యం కల్పించేందుకు పెద్దపల్లి షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సుల్తానాబాద్ మండల మహిళా సమాఖ్యలోని వీఓఏ మహిళలకు ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా షీ టీమ్ సభ్యురాలు స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత, చైల్డ్ సేఫ్టీ, ఆన్‌లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్ అంశాలపై వివరించారు. మహిళల రక్షణ కోసం ప్రతిరోజూ బస్టాండ్లు, ప్రధాన కూడళ్లు, జనసమ్మర్ద ప్రాంతాలు, కళాశాలల వద్ద షీ టీమ్ నిరంతర నిఘా కొనసాగిస్తోందని తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురైతే మహిళలు, విద్యార్థినులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.అధిక లాభాల ఆశతో సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, లోన్ యాప్‌ల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని చెప్పారు. అలాగే మహిళలు ఏదైనా ప్రమాదం లేదా బెదిరింపులకు గురైనప్పుడు వెంటనే 100/112 నంబర్లకు డయల్ చేసి పోలీసుల సహాయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కనుకయ్య, షీ టీమ్ సభ్యులు సురేష్, మోనిక తదితరులు పాల్గొన్నారు.

యోగా ద్వారా ఒత్తిడి లేని ఆరోగ్యకరమైన జీవనశైలి సాధ్యం

కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ యోగా సాధనను తమ దైనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపునిచ్చారు. జూన్ 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పెద్దపల్లి జిల్లావ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆయుష్ విభాగం, జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా అనే ఇతివృత్తంతో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో భారీ యోగా శిబిరాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. యోగా ద్వారా ఒత్తిడి లేని, సుఖమయ జీవనశైలిని అలవర్చుకోవచ్చని పేర్కొన్నారు. జూన్ 21వ తేదీ ఉదయం 6 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం కానుండగా, పాల్గొనేవారు ఉదయం 5 గంటల 45 నిమిషాలకే వేదికకు చేరుకోవాలని సూచించారు. ఈ యోగా శిక్షణ మరియు ప్రదర్శన అందరికీ పూర్తిగా ఉచితమని స్పష్టం చేశారు. శిబిరంలో పాల్గొనే వారు తమ వెంట సొంత యోగా చాప లేదా తెల్లటి దుప్పటి తీసుకురావాలని, ఆసనాలు సులభంగా చేయడానికి అనువైన వదులుగా ఉండే దుస్తులు ధరించి రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో సూచించారు.

తెలంగాణ మున్నూరు కాపు సంఘం(పటేల్స్) పెద్దపల్లి జిల్లా కో-కన్వీనర్‌గా అడువాల తిరుపతి నియామకం



జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం బాలరాజ్ పల్లి గ్రామానికి చెందిన అడువాల తిరుపతి పటేల్ జిల్లా మున్నూరు కాపు సంఘం (పటేల్స్) కో కన్వీనర్ గా నియామక పత్రాన్ని వేములవాడలోని మున్నూరు కాపు అన్నదాన సత్రంలో తెలంగాణ మున్నూరు కాపు సంఘం (పటేల్స్) రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, పెద్దపల్లి జిల్లా కన్వీనర్ పెంట రాజేష్ పటేల్ సమక్షంలో నియామక పత్రాన్ని అందించారు.గ్రామ గ్రామానా మున్నూరు కాపు సంఘం కమిటీలను ఏర్పాటు చేయాలని మున్నూరు కాపు సమాజాన్ని ఐక్యపరచాలని యువతను సంఘ కార్యకలాపాల్లో భాగస్వాములు చేయాలని సంఘ బలోపేతానికి ప్రతి నాయకుడు కృషి చేయాలని రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెంట రాజేష్ పటేల్,రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పాల్గొన్నారు.



పెద్దపల్లి వార్త



సేవా స్ఫూర్తికి కొత్త సారథులు

లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి 15వ ఇన్‌స్టాలేషన్ వేడుక

ఘనంగాప్రెసిడెంట్‌గా కోదాటి ప్రవీణ్, సెక్రటరీగా ఎతిరాజ్ సురేష్, ట్రెజరర్‌గా రెడ్డి రవీందర్ రెడ్డి బాధ్యతలు స్వీకారం

అవయవదాన సేవలకు గుర్తింపుగా వాసుకు సన్మానం

గోదావరిఖని,ప్రభాత వార్త:





సామాజిక సేవా కార్యక్ర మాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి 15వ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమం స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. 2026-27 లయనిస్టిక్ సంవత్సరానికి నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించింది.కార్యక్రమానికి ముఖ్య అతిథి, ఇన్‌స్టాలేషన్ చైర్‌పర్సన్‌గా విచ్చేసిన ఎఫ్‌వీడీజీ లయన్ గుంటుక చంద్రప్రకాశ్ నూతన పదవీ బాధ్యతలను చేపట్టిన నాయకులకు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా లయన్ కోదాటి ప్రవీణ్‌ను అధ్యక్షుడిగా, లయన్ ఎతిరాజ్ సురేష్‌ను కార్యదర్శిగా, లయన్ రెడ్డి రవీందర్ రెడ్డిని ఖజాంచీగా అధికారికంగా ప్రకటించారు.ఈ సందర్భంగా మాట్లాడిన గుంటుక చంద్రప్రకాశ్, లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణ, అవయవదాన అవగాహన వంటి రంగాల్లో క్లబ్ మరింత చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. నూతన కార్యవర్గం సేవా దృక్పథంతో ముందుకు సాగాలని అభినందించారు.

అవయవదాన ప్రచారకుడికి గౌరవం

మరణానంతరం అవయవదానంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సదాశయ సేవా ఫౌండేషన్ బాధ్యులు వాసును ఈ సందర్భంగా ప్రత్యేకంగా సన్మానించారు. సమాజంలో అవయవదానంపై చైతన్యం పెంపొందించడంలో ఆయన చేస్తున్న కృషిని వక్తలు ప్రశంసించారు. కార్యక్రమంలో గెస్ట్స్ ఆఫ్ హానర్‌గా లయన్స్ వొల్లాల హరికృష్ణ, కొల్లూరి ఆనందం, నార్ల ప్రసాద్, సోమారపు లావణ్య, కొమురవెల్లి సుధాకర్, జయప్రకాష్ చావ్డా, గుంత వినోద్, మామిడిపెల్లి శ్రీధర్, కొల్లూరి విజేందర్, కొలిపాక సతీష్ పాల్గొన్నారు. అలాగే ఇనుగుర్తి రమేష్, బంక రామస్వామి, కజంపురం రాజేందర్, రమణారావు, గోపాలరావు, రంగారావు, షేగంటి నరేష్, విక్రమ్, రత్నాకర్, తాటికొండ రాజు, మల్లికార్జున్ తదితర సీనియర్ లయన్స్ హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి కుటుంబ సభ్యులతో పాటు గోదావరిఖని, వాసవి, జ్యోతినగర్ ప్రగతి లయన్స్ క్లబ్‌ల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో మరిన్ని ప్రజోపయోగ సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

అర్హులైన ఓటర్ల జాబితా కై ప్రత్యేక సమగ్ర సవరణ

అర్హులను జాబితాలో చేర్చి

అనర్హులు జాబితాలో

లేకుండా చేయడం

ఏ న్యూమరేషన్ ఫారంలో ప్రజలు

వివరాలు తెలపాలి

జూన్ 25 నుంచి జూలై 24 వరకు

బిఎల్వోలు ఇంటింటికి

ట్రైనీ కలెక్టర్ హరి ప్రసాద్

చొప్పదండి,ప్రభాతవార్త:

భారత ఎన్నికల సంఘం అర్హులైన పౌరులను ఓటర్ల జాబితాలో చేర్చి, అనర్హులు జాబితాలో లేకుండా ఉండేందుకు జూన్ 25 నుండి జూలై 24 వరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని



ట్రైనీ కలెక్టర్ పి. హరి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో అధికారులకు ట్రైనీ కలెక్టర్ హరి ప్రసాద్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్యుమరేషన్ ఫారంలో అధికారులు ఇంటింటికి వచ్చినప్పుడు పూర్తి వివరాలు తెలియజేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ ఫారం జూన్ 25 నుండి జూలై 24 వరకు బి ఎల్ ఓ లు ఇంటింటికి వెళ్లి యానిమరేషన్ ఫారం ను పంపిణీ చేస్తారని, ఓటర్లకు సంబంధించిన వివరాలను నింపుటకు సహాయం చేసి అన్యుమరేషన్ ఫారం ను బి ఎల్ ఓ లు తీసుకుంటారని హరి ప్రసాద్ పేర్కొన్నారు. ఫారంలో పూర్వ ఫోటో, ప్రస్తుత ఫోటో జత చేసి పుట్టిన తేదీ, ఆధార్ నెంబరు, ఫోన్ నెంబరు, తల్లిదండ్రులు, భాగస్వామి వివరాలను తెలపాలన్నారు. 2002లో నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, జాబితాలోని ఇంటి యజమాని వారి తల్లిదండ్రుల లేక గ్రాండ్ పేరెంట్స్ ల వివరాలను ఫారంలో నింపవలసి ఉంటుందని పేర్కొన్నారు. వివరాలను ఓటర్స్. ఈ సి ఐ.జి ఓ వి. ఐ ఎన్ లో లాగిన్ అయి వివరాలను పొందవచ్చని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారం ను పైన తెలిపిన మెయిల్ నుండి డౌన్లోడ్ చేసుకొని, నింపిన ఫారం ను జూన్ 25 నుండి జూలై 24 లోగా అప్లోడ్ చేసి ఎక్నలెడ్జ్మెంట్ బి ఎల్ ఓ లకి అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి పి నవీన్ కుమార్, మాస్టర్ శిక్షకులు, గిర్దవార్స్, బి ఎల్ వో లు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో 2 లక్షల రూపాయల ఆస్తి నష్టం

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి గుట్ట సమీపంలో గురువారం జరిగిన అగ్నిప్రమాదంలో దాదాపు 2 లక్షల రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధితులు పేర్కొన్నారు. బాధిత రైతు అన్నాడి వెంకటరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తనకు గ్రామ శివారులో మామిడి తోట ఉండగా పక్కనే కొలు వ్యవసాయం చేస్తున్న మండల లక్ష్మయ్య అనే రైతు తన పొలంలో చెత్తను కాల్చి వేస్తుండగా గాలి దుమారం చెలరేగి తన వ్యవసాయ క్షేత్రంలోని 13 మామిడి చెట్లు అలాగే డ్రిప్ పైపులైన్, మిగతా పైపులు కాలి బూడిద అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మామిడి తోట పక్కనే ఉన్న ఏడు టేకు చెట్లు కూడా కాలిపోయాయని తెలిపారు. తన వ్యవసాయ భూమి పక్కనే ఉన్న రైతు తన వ్యవసాయ భూమి లోని చెత్తను కాల్చివేసే క్రమంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుందని వాపోయాడు. నష్టపరిహారం అందించి బాధిత రైతులను ఆదుకోవాలని సర్పంచ్ లింగాల ఆనంద్, గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరారు.

చొప్పదండి మండలం మంగళపల్లి గ్రామంలో 10 సి సి కెమెరాలు ఏర్పాటు

చొప్పదండి ఎస్ ఐ నరేష్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి మండల పరిధిలోని మంగలపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, ఇతర దాతల సహాయంతో గ్రామ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 10 కమ్యూనిటీ సీసీ కెమెరాల ను గురువారం చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి మట్లాడుతు ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల ఎటువంటి దొంగతనాలు జరగకుండా, ఆసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉపయోగపడతాయని మరియు జరిగిన వెంటనే గుర్తుంచడానికీ దిది కెమెరాలు ఉపయోగపడతాయని, ఒక సి సి కెమెరా 100 మంది పోలీసులతో సమానమని కావున చొప్పదండి మండలం లోని ప్రతి గ్రామంలో మంగళపల్లి గ్రామంలాగా సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలు ముందుకు రావాలని సూచించారు. మంగళపల్లి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయ్యటానికి సహకరించిన సర్పంచ్ పెద్దెల్లి శారద సురేష్, ఉప సర్పంచ్ ఎవన్ రెడ్డి లకు ఇతర దాతలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, కార్యవర్గ సిబ్బంధి, ఎఎస్ఐ ఫసియుద్దీన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట పూజల్లో పాల్గొన్న డా.బోగ శ్రావణి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండల పరిధిలోని అంబారి పేట్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యం లో గురువారం శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకకు భారతీయ జనతా పార్టీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆమె పాల్గొని,అమ్మవారికి ప్రత్యేక అర్చనలు చేశారు.అనంతరం ఆలయ అర్చకులు ఆమెకు వేద ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడిసెల గంగాధర్, ఉపసర్పంచ్ వురెడి గంగాధర్,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పొగుల నారాయణ,సంఘం నాయకులు వురెడి నవీన్,పవన్ సింగ్,కాశెట్టి తిరుపతి,రఘు, భూమేష్,నరేష్‌లతో పాటు ముదిరాజ్ సంఘం కార్యవర్గ సభ్యులు,గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.విగ్రహ ప్రతిష్టాపనను పురస్కరించుకుని అంబారిపేట్ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకోగా, మహిళలు,భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

జగిత్యాల మండల ఉపసర్పంచుల ఫోరం నూతన కమిటీ ఎన్నిక

మండల ఉపాధ్యక్షుడిగా ధర్మారం గ్రామానికి

చెందిన ధీకొండ ప్రేమ్‌నాథ్ నియామకం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బొట్టా కార్తీక్, ప్రధాన కార్యదర్శి మెరుగు జంపన్న, అలియా జానీ, ఉపాధ్యక్షులు గణవేని నందిని, మల్లేష్ యాదవ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు ముత్యాల స్వామి ఆధ్వర్యంలో జగిత్యాల మండల ఉపసర్పంచుల ఫోరం నూతన కమిటీని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ధర్మారం గ్రామానికి చెందిన ధీకొండ ప్రేమ్‌నాథ్‌ను మండల ఉపసర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడిగా నియమించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన కమిటీ సభ్యులు ఉపసర్పంచుల సమస్యల పరిష్కారం, గ్రామాల సమగ్ర అభివృద్ధి,స్థానిక సంస్థల బలోపేతం, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు .ఈ సందర్భంగా పలువురు నాయకులు, ఉపసర్పంచులు నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ,ఉపసర్పంచుల హక్కుల పరిరక్షణతో పాటు గ్రామీణాభివృద్ధికి కమిటీ కృషి చేయాలని ఆకాంక్షి ంచారు.

చొప్పదండి వార్త

సామాజిక సేవా కార్యక్రమాల వైపు ముందుకెళ్తాం

లయన్స్ క్లబ్ నూతన కమిటీ

చొప్పదండి,ప్రభాతవార్త:



సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకు వెళతామని చొప్పదండి లయన్స్ నూతన కమిటీ తెలిపింది. ఈ మేరకు గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి నూతన కార్యవర్గ ఇన్స్టాలేషన్ (ప్రమాణ స్వీకారం) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఇన్స్టాలేషన్ ఆఫీసర్ గా రెండో గవర్నరర్ లయన్ ఉదారి చంద్రమోహన్, నూతన కార్యవర్గం అధ్యక్షులు గా వల్లాల జగన్, ప్రధాన సెక్రటరీ దూస రాము, కోశాధికారి గా సిరిపురం రాజు లను ప్రమాణ స్వీకారం చేయంచగా ముఖ్య అతిథి గా జిల్లా గవర్నరర్(ఇ) మోర బద్రేశం హజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినేట్ సెక్రటరీ వల్లాల క్రిష్ణహరి, జిల్లా క్యాబినేట్ కోశాధికారి కొల్లూరి ఆనందం, జిల్లా క్యాబినేట్ మెంబర్ కోశాదికారి కొల్లూరి జితేందర్, మహేశుని మల్లేశం,లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు తొడుపునూరి సత్యనారాయణ, సభ్యులు పెద్ది లక్ష్మీకాంత, తొడుపునూరి లక్ష్మయ్య, మామిడి రాజేష్ పవార్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గం లో ఆర్థిక సామాజిక సేవే లక్ష్యం

గాతుడి లచ్చన్న ఆర్థిక సహాయం

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి నియోజకవర్గం లో ఆర్థిక సామాజిక సేవే లక్ష్యంగా చొప్పదండి నియోజకవర్గ సామాజిక వేత్త తుడి లచ్చన్న ముందుకు సాగుతున్నారు. అందులో భాగంగా గురువారం చొప్పదండి మండల కేంద్రానికి చెందిన మర్రిమడ్ల రమేష్‌సౌమ్య కుమారుడు అయిన నితీష్ వర్ధన్ (వయసు 6సంవత్సరాలు) గత కొన్నిరోజుల క్రిందట వడదెబ్బ తగిలి చనిపోవడం జరిగింది. విషయాన్ని తెలుసుకున్న సామజిక వేత్త తూడి లచ్చన్న వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులని పరామర్శించి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. నిరుపేదలకు అండగా నిలుస్తూ తనవంతు ఆర్థిక సహాయం అందిస్తున్న తుడి లచ్చన్న ను పట్టణం లోని యువత అభినందించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి కౌన్సిలర్ జిట్టా కుమార్ గారు, మంద లవ్ కుమార్ , కిట్టు, రాకేష్ మరియు రవి గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

కిషోర బాలికలకు ముగ్గుల పోటీలు

చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి మండలంలో నవ భారతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం స్నేహ ప్రోగ్రాం, కిషోర్ బాలికల అవేర్నెస్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల ఎంపీడీఓ వేణుగోపాల్, ఐ సి డి ఎస్ సూపర్వైజర్స్ సుధారాణి, మస్రత్ , ఏపీఎం.వాణి శ్రీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సి హెచ్ ఓ వెంకట స్వామి, పోలీస్ కానిస్టేబుల్ సిబ్బంది , ఎంఎస్ అధ్యక్షురాలు సౌమ్య , సి.సి.లు , వి ఓ ఎ ఎస్, అన్ని గ్రామాల కిషోర్ బాలికలు హాజరు కావడం జరిగింది, ముగ్గులపోటి లు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

సిఐటియు మున్సిపల్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో నిరసన దీక్ష

దీవేములవాడ టౌన్, ప్రభాతవార్త:



మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు మునిసిపల్ కార్మికుల సంఘం రాష్ట్ర కోశాధికారి గుర్రం అశోక్ అన్నారు.తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ ఆఫీసుల ముందు రెండు రోజులపాటు నిరసన దీక్షలో భాగంగా వేములవాడ పట్టణ మున్సిపల్ కార్యాలయం ముందు వేములవాడ మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో దీక్షలను సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మోసం రమేష్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి గుర్రం అశోక్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. మున్సిపల్ కార్మికులందరినీ పర్మనెంట్ చేయాలని, కార్మికులందరికీ కనీస వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలని, చనిపోయిన వారి కార్మికుల స్థానంలో మరియు 60 సంవత్సరాలు పైబడిన కార్మికుల స్థానంలో వారి వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని, పిఎఫ్ ఈఎస్ఐలు సక్రమంగా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల డిమాండ్ల పై రెండు రోజులపాటు నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ పట్టణ అధ్యక్షులు సరిపల్లి నరేష్, ప్రధాన కార్యదర్శి దుబ్బల లచ్చయ్య, ఉపాధ్యక్షులు సుంకపాక పరశ రాములు ,సావనపల్లి శ్రీనివాస్, బొట్టు శ్రీనివాస్, ఎండి అజ్జు తదితర కార్మికులు పాల్గొన్నారు

వేములవాడలో స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు చర్యలు

11వ వార్డులో శుద్ధ జల కేంద్రాన్ని పునఃప్రారంభించిన

మునిసిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు ప్రజల తాగునీటి కష్టాలకు ఎట్టకేలకు విముక్తి లభించింది. గత కొంతకాలంగా పూర్తిగా నిరుపయోగంగా మారిన స్థానిక శుద్ధజల కేంద్రాన్ని మున్సిపల్ యత్రాంగం యుద్ధప్రాతిపదికన పునఃప్రారంభించారు. మరమ్మతులు పూర్తయిన ఈ ప్లాంట్‌ను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, స్థానిక కౌన్సిలర్ వెంగల అనిత శ్రీకాంత్‌తో కలిసి గురువారం ప్రజలకు వినియోగంలోకి తీసుకువచ్చారు. అయితే ఇటీవల నిర్వహించిన ప్రజా పాలన పట్టణ ప్రణాళిక వార్డు సభలో స్థానికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక తాగునీటి ఎద్దడి, అంతర్గత రహదారుల దుస్థితిని కౌన్సిలర్, వార్డు నాయకులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే.. క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్‌ను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో బుధవారం మున్సిపల్ అధికారులతో కలిసి వార్డులో పర్యటించిన చైర్మన్ పుల్కం రాజు, మూలనపడ్డ ప్లాంట్‌ను పరిశీలించి కేవలం 24 గంటల్లోనే మరమ్మతు చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రధాన లక్ష్యమని, అందులో భాగంగానే ప్రజలందరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు శ్రమిస్తున్నామని తెలిపారు. అతి తక్కువ సమయంలోనే పనులను పూర్తి చేసిన మున్సిపల్ సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు పీర్ మొహమ్మద్, వార్డు నాయకులు, మున్సిపల్ అధికారులు మరియు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

చినుకు కోసం ఎదురు చూపులు.. రైతన్నల ఆందోళన

వర్షాలు లేక సన్నగిల్లుతున్న పత్తి మొక్కలు

వేములవాడ రూరల్ ప్రభాత వార్త

జూన్ నెల సగం దాటినా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతన్నల్లో ఆందోళన నెలకొంది. ఇప్పటికే పత్తి విత్తనాలు వేసిన రైతులు ఆకాశం వైపు ఆశగా ఎదురు చూస్తున్నారు. వర్షాభావం కారణంగా మొలకెత్తిన పత్తి మొక్కలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది.వ్యవసాయ పనుల కోసం అప్పులు చేసి విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన రైతులు వానలు కురవకపోవడంతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోసారి విత్తనాలు వేయాల్సి వస్తే అదనపు భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఖిఖిచినుకు లేక సన్నగిల్లుతున్న పత్తి మొక్కలు అనే పరిస్థితి ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో కనిపిస్తోంది. త్వరలోనే మంచి వర్షాలు కురిసి పంటలు పుంజుకోవాలని రైతన్నలు ఆశాభావంతో ఎదురుచూస్తున్నారు.

భీమేశ్వర స్వామి సన్నిధానాన్ని దర్శించుకున్న రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్ పర్సన్

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్ పర్సన్ గుంజ రేణుక నారాయణ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చకులు నిర్వహించి, ఆశీర్వాదాలు పొందారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు, వేద పండితులు వారికి వేదాశీర్వచనం అందజేసి, స్వామివారి తీర్థప్రసాదాలు, ప్రసాదాన్ని అందించారు. దర్శన అనంతరం ఆలయ విశిష్టత, ఆధ్యాత్మిక ప్రాధాన్యత గురించి ఆలయ అధికారులు, అర్చకులు వివరించారు. స్వామివారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.



ఎల్పీజీ వినియోగదారులకు ఈకేవైసీ చేసుకోవాలి

ప్రభాత వార్త కోనరావుపేట:



ఎల్పీజీ గ్యాస్వి నియోగ దారులు తమ గ్యాస్ సబ్సిడీని కోల్పోకుండా ఉండేందుకు 2026 జూన్ 30లోగా ఈకేవైసీ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయాలని శ్రీ వెంక టేశ్వర హెచ్పీ గ్యాస్ గ్రామీణ విత్రాక్ ప్రొప్రైటర్ గంప అభిషేక్ తెలిపారు.కేంద్ర పెట్రోలియం శాఖ మరియు చమురు సంస్థల ఆదేశాల మేరకు వినియోగదారులు తమ గ్యాస్ కనెక్షన్‌కు ఆధార్ అనుసంధానం చేయించడంతో పాటు బయోమెట్రిక్ (వేలిముద్ర) ధృవీకరణను పూర్తి చేయాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం శ్రీ వెంకటేశ్వర హెచ్పీ గ్యాస్ పరిధిలో 3,447 గ్యాస్ కనెక్షన్లకు ఈకేవైసీ పెండింగ్‌లో ఉందని తెలిపారు. గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి చేయని వినియోగదారులు భవిష్యత్తులో గ్యాస్ సిలిండర్ బుకింగ్, సబ్సిడీ పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు.ప్రధాన మంత్రి ఉజ్వల యోజన లబ్ధిదారులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ మహాలక్ష్మి పథకం లబ్ధిదారులు కూడా తప్పనిసరిగా ఈకేవైసీ పూర్తి చేయాలని సూచించారు. వినియోగదారులు తమ గ్యాస్ ఏజెన్సీని సంప్రదించి ఆధార్ లింకింగ్, బయోమెట్రిక్ ధృవీకరణ పూర్తి చేసుకోవాలని కోరారు.అలాగే హెచ్పీ గ్యాస్ వినియోగదారులు హెచపిపే యాప్ ద్వారా కూడా ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకునే సౌకర్యం అందుబాటులో ఉందని తెలిపారు.

భీమేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.1.70కోట్లు

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో గత 28 రోజుల కాలంలో భక్తులు సమర్పించిన హుండీ ఆదాయంను గురువారం లెక్కించారు. ఈ హుండీ లెక్కింపు ఆలయ ఈవో రమాదేవి, కరీంనగర్ ఏసీ ఆఫీస్ పరిశీలకులు రాజమౌళి, డీఈఓ భాస్కర శర్మ పర్యవేక్షణలో జరిగింది. కాగా నగదు రూపంలో రూ.1,70,65,200 ఆదాయం రాగా, విశ్రమ బంగారం 80 గ్రాముల 500 మిల్లీ గ్రాములు, మిశ్రమ వెండి 7కిలోల 400 గ్రాములు వచినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహాధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీసు సిబ్బందితోపాటు శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి వారు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

సబ్ స్టేషన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

-విద్యుత్ శాఖ ఎస్ఈ వేణుమాధవ్

చందుర్తి / ప్రభాతవార్త:



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో నిర్మిస్తున్న సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని టీజీఎన్పీడిసిఎల్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్ఈ టి, వేణుమాధవ్ అన్నారు, చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో నిర్మిస్తున్న విద్యుత్ సబ్‌స్టేషన్‌ను గురువారం పరిశీలించారు, ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరాను అందించడమే లక్ష్యంగా చందుర్తి మండలం లో మూడు గ్రామాల్లో విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు, ఇందులో భాగంగా ఎన్గల్ గ్రామంలో జరుగుతున్న నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్కిల్ పరిధిలో విద్యుత్ మౌలిక వసతులను బలోపేతం చేసేందుకు, ముఖ్యంగా గ్రామీణ వ్యవసాయ రంగాలకు నిరంతర విద్యుత్ అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.ఎన్గల్ పరిసర గ్రామాల్లో లోవోల్టేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఈ సబ్‌స్టేషన్ నిర్మాణం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామన్నారు,నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని క్షేత్రస్థాయి సిబ్బందిని, కాంట్రాక్టర్లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఈ వెంకటరమణ ఎఈ పృథ్వి స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

రామన్నపేటలో ప్రభుత్వ భూముల కబ్జాపై విచారణ జరపాలి

ప్రభాత వార్త-కోనరావుపేట:



కోనరావుపేట మండలం రామన్నపేట గ్రామంలో ప్రభుత్వ భూముల అక్రమ కబ్జాలపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, సమగ్ర విచారణ జరపాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ బిగుల్ల బాబు అన్నారు. గురువారం కోనరావుపేట మండల తాసిల్దార్ వరలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.. గ్రామంలోని సర్వే నంబర్ 12లో ఉన్న ప్రభుత్వ గుట్ట భూమి, స్థానిక వరి కొనుగోలు కేంద్రానికి సమీపంలో ఉందన్నారు. గతంలో వార్డు మెంబర్, ఉపసర్పంచ్‌గా పనిచేసిన కొలనూరి మహిపాల్ రెడ్డి భూమిని అక్రమంగా కబ్జా చేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కబ్జా కారణంగా వరి కొనుగోలు కేంద్రం అభివృద్ధి పనులకు తీవ్ర ఆటంకం కలుగుతోందని, దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామ శివారులోని మల్లారెడ్డి కుంట కట్ట కింద భాగంలో గల సర్వే నంబర్ 122లో 14 గుంటల భూమిని అక్రమంగా పట్టా చేయించుకోవడమే కాకుండా, దానికి ఆనుకుని ఉన్న మరికొంత ప్రభుత్వ భూమిని కూడా ఆక్రమించినట్లు ఆరోపణలు ఉన్నాయని వివరించారు. రెవెన్యూ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, అక్రమంగా పొందిన పట్టాలను రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

నియోజకవర్గ అభివృద్ధికి భారీగా నిధులు కేటాయింపు



మంథని ప్రభాతవార్త:

మంథని నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరోసారి భారీ నిధులను మంజూరు చేయించారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న 10 మండలాల్లో సి ఆర్ ఆర్ కింద సీసీ రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధి పనుల కోసం రూ.5 కోట్ల నిధులను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మంథని మండలంలో అడవిసోమన్ పల్లి, భట్టుపల్లి, బిట్టుపల్లి, ఆరెంద, ఎక్లాస్ పూర్, గోపాల్ పూర్, గుంజపడుగు, గుమ్మనూరు, కన్నాల, ఖానాపూర్, ఖాన్సాయిపేట, లక్కెపూర్, మైదుపల్లి, నాగారం, నగరంపల్లి, నాగేపల్లి, పోతారం, పుట్టపాక, సూరయ్య పల్లి, ఉప్పట్ల, వెంకటాపూర్, చిల్లపల్లి గ్రామాలకు 10 లక్షలు, బెస్తపల్లి, చిన్నఓదెల, దుబ్బపల్లి, మల్లారం, మల్లేపల్లి, సిరిపురం, తోటగోపయ్యపల్లి, గ్రామాలకు 5 లక్షల చొప్పున నిధులు మంజూరు చేశారు.

గ్రామాలకు మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

-మంత్రి శ్రీధర్ బాబు

గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం, పారిశుధ్యాన్ని బలోపేతం చేయడం, ముఖ్యంగా ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులను అభివృద్ధి చేయడం ఈ నిధుల ప్రధాన ఉద్దేశ్యమని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ నిధులతో గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు మెరుగుపడి ప్రజలకు సౌకర్యాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సమానంగా నిధులు కేటాయించి అభివృద్ధి బాటలో నడిపిస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు 10 మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ సర్పంచ్ లు, ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి కృషితో మంథని నియోజకవర్గం రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా అభివృద్ధి చెందుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

సింగరేణిపై రాజకీయ దాడులు మానుకోవాలి

- కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం, ఐఎన్టీయూసీ లక్ష్యం

ఐఎన్టియుసి సెంట్రల్ సీనియర్ ఉపాధ్యక్షుడు ధర్మపురి

రామగిరి ప్రభాతవార్త:

సింగరేణి పై రాజకీయ దాడులు మానుకోవాలని కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం, ఐఎన్టియుసి లక్ష్యమని, ఐఎన్టియుసి సెంట్రల్ సీనియర్ ఉపాధ్యక్షుడు ధర్మపురి అన్నారు. గురువారం రామగుండం ఆర్ జి 3ఏ ఎల్ పి ఏపీ ఏ లో సింగరేణి కోల్ మైన్ లేబర్ యూనియన్ (ఐవిగిడి) ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సెంట్రల్ సీనియర్ ఉపాధ్యక్షులు ధర్మపురి మాట్లాడుతూ పది సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి సమస్యలను నిరక్ష్యం చేసి, కార్మికుల జీవితాలతో చెలగాటమాడిందని ఆయన విమర్శించారు. ముఖ్యంగా కార్మికుల మారుపేర్ల సమస్యలను సంవత్సరాల పాటు పెండింగ్‌లో ఉంచి జాప్యం చేసిందని ఆరోపించారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సమస్యల పరిష్కారానికి వేగంగా చర్యలు చేపడుతుండటాన్ని జీర్ణించుకోలేక కొందరు నాయకులు కార్మికుల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఒకవైపు టిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల



కవిత, మరోవైపు మాజీ మంత్రి హరీష్ రావు సింగరేణిపై చేస్తున్న దండయాత్రను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.సింగరేణి సంస్థను, కార్మికుల ప్రయోజనాలను కాపాడే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం మరియు ఐఎన్టీయూసీ తీసుకుంటుందని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నన్ని రోజులు కార్మికులను గాలికి వదిలేసి, ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత సవతి ప్రేమ చూపించడం సమంజసం కాదన్నారు.కార్మికుల సంక్షేమం కోసం నిజాయితీగా పనిచేసే వారికే కార్మికులు మద్దతు ఇస్తారని, కేవలం మాటలతో కార్మికులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తే కార్మిక క్షేత్రంలోనే తగిన సమాధానం చెబుతారని ధర్మపురి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి సాయికృష్ణ, నరేందర్, ప్రేమ్ కుమార్, సందీప్, రాజు, సంపత్, సురేష్, రాకేష్ మరియు పలువురు కార్మిక సోదరులు పాల్గొన్నారు.

నిధుల కొరతను నిరసిస్తూ ఉపాధి హామీ పనులకు వెళ్లిన సర్పంచ్

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలంలోని గాజులపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ కారెంగుల సుధాకర్ గ్రామ పంచాయితీల ఆర్థిక ఇబ్బందులను నిరసిస్తూ ఉపాధి హామీ కూలీ పనులకు వెళ్లడం స్థానికంగా చర్చనీయాంశమైంది. గ్రామాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయిస్తున్నామని ప్రకటిస్తున్నప్పటికీ, గ్రామపంచాయితీలకు అవసరమైన నిధులు సకాలంలో అందకపోవడంతో అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణతో పాటు ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులు నిధుల లేమితో తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని తెలిపారు. గ్రామ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయితీని ఆశయిస్తున్నప్పటికీ, నిధులు లేక పనులు చేపట్టలేని పరిస్థితి నెలకొందన్నారు.గ్రామాల అభివృద్ధికి అవసరమైన పెండింగ్ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, గ్రామపంచాయితీలను ఆర్థికంగా బలోపేతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకే తాను ఉపాధి హామీ పనులకు వెళ్లినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సర్పంచ్ ఉపాధి హామీ పనులకు వెళ్లిన ఘటనతో గ్రామపంచాయితీల ఆర్థిక పరిస్థితి, నిధుల కొరత సమస్య మరోసారి వెలుగులోకి వచ్చిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

అంగరంగ వైభవంగా ఊరు కొలుపు ఉత్సవాలు

కన్నుల పండువగా దేవతామూర్తుల ప్రాణ ప్రతిష్ట మహోత్సవం

రంగయ్యపల్లిలో భక్తుల కోలాహలం

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని రంగయ్యపల్లి గ్రామంలో ఊరు కొలుపు ఉత్సవాలు వైభవోపేతంగా జరిగాయి. ఈ ఉత్సవాలతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. భక్తిభావం ఉట్టిపడేలా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో స్థానిక ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మూడవ రోజు గురువారం నాడు అత్యంత కీలకమైన దేవతామూర్తుల ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం వంగల నరహరి ఆచార్యులు, వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. మొదటి రోజు మంగళవారం నాడు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ఉత్సవాలు ఘనంగా ప్రారంభం కాగా, రెండవ రోజు బుధవారం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా హోమ పూజలు, కుంకుమ అర్చనలు నిర్వహించారు.గ్రామ రక్షణ కోసం, ప్రజల ఆయురారోగ్యాల కొరకు ప్రత్యేకంగా దిష్టి గుమ్మడికాయ పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు. చివరి రోజు దేవతామూర్తుల ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కన్నుల పండువగా జరిగింది. భక్తులు భారీగా తరలి రావడంతో రంగయ్యపల్లిలో కోలాహలం నెలకొంది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామస్తులను చల్లంగా చూడాలని, ప్రజలందరూ సుబిక్షంగా వర్ధిల్లేలా దీవించాలని వేడుకున్నారు. ఈ వేడుకల్లో సర్పంచ్ నక్క రాజేశ్వరీ రాజయ్య, ఉప సర్పంచ్ కారుకూరి సతీష్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, మహిళలు తదితరులున్నారు.



మంథని వార్త



గూడు లేని పేదలు ఉండకూడదన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

ముత్తారం, ప్రభాతవార్త:



గూడు లేని పేదలు ఉండకూడదన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మారుపాక సుజాత మధుకర్ కట్టుకుంటున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పనులను గురువారం కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రతి పేదకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నారని అన్నారు. ఇంటి నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకొని గృహప్రవేశం చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్కం ప్రభాకర్, కొట్టే ఉపేందర్, అనవేన తిరుపతి, ముత్తారం మండల స్వర్ణకారుల అధ్యక్షుడు ఆకోజు అశోక్, వార్డు సభ్యులు దామ మదన్, మార్త మహేందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాంపాని సదయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు సాదా స్వామి తదితరులున్నారు.

వార్తకు స్పందన

అక్కేపల్లిలోనే అంగన్వాడి సెంటర్ నిర్వహణ

-క్షేత్రస్థాయిలో పరిశీలించిన సిడిపిఓ

మంథని ప్రభాతవార్త:



సింగరేణి ఓపెన్ కాస్ట్ విస్తరణలో భాగంగా మంథని మండలం అక్కేపల్లి గ్రామం కొత్తగా ఏర్పాటు చేసే ఆర్ అండ్ ఆర్ కాలనీకి తరలించగా గ్రామస్తులు మాత్రం ఆర్ అండ్ ఆర్ కాలనీకి వెళ్లకుండా పాత అక్కేపల్లి గ్రామంలోనే ఉండగా అంగన్వాడి పాఠశాల కొత్త భవనంలో కి మారటంతో విద్యార్థులు వెళ్ళటం లేదని వార్త దినపత్రిక కథ వెలువరుచగా గురువారం సిడిపిఓ పుష్పలత గ్రామాన్ని సందర్శించి సమస్యను పరిష్కరించారు. అక్కేపల్లి గ్రామంలో విద్యార్థులు ఉండగా కొత్త భవనంలోకి అంగన్వాడీ టీచర్ ఆయాలు వెళుతుండటంతో విద్యార్థులకు పాఠశాల అందుబాటులో లేకుండా పోయింది. వార్త కథనం ద్వారా విషయం తెలుసుకున్న సిడిపిఓ పుష్పలత అక్కేపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామం ఆర్ అండ్ ఆర్ కాలనీ కి తరలి వెళ్లే వరకు పాత స్థలంలోనే అంగన్వాడి పాఠశాల నడిపించాలని స్థానికంగా ఉన్న అంగన్వాడీ టీచర్ ను, ఆయాను ఆదేశించారు. సిడిపిఓ ఆదేశాలతో గురువారం నుండి అక్కేపల్లి గ్రామంలోని అంగన్వాడి పాఠశాలను యధావిధిగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. సిడిపిఓ తీసుకున్న చోరవతో గ్రామంలోని చిన్నారులకు బాలింతలకు,గర్భిణీ, స్త్రీలకు అంగన్వాడి పాఠశాల అందుబాటు లోకి వచ్చినందుకు గ్రామ ప్రజలు సిడిపిఓ కు కృతజ్ఞతలు తెలిపారు

అమ్మ మాట - అంగన్వాడిలో అక్షరాభ్యాసం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండలం లోనిరాఘవపట్నం అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టి అక్షరాలు దిద్దించారు.అనంతరం తల్లులకు అవగాహన కల్పిస్తూ మూడు నుంచి ఐదు సంవత్సరాల వయస్సు గల పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రానికి పంపించాలని, తద్వారా పిల్లల శారీరక, మానసిక వికాసంతో పాటు ప్రాథమిక విద్యా నైపుణ్యాలు మెరుగుపడతాయని వివరించారు. ఈ



కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడి టీచర్లు రమాదేవి, జలజ, ఆయా, ఆశా కార్యకర్తలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

టాస్క్‌ఫోర్స్ పోలీసుల మెరుపు దాడి

2 అక్రమ ఇసుక డంపులు సీజ్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా, నిల్వలను అరికట్టేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోంది. సీపీ గౌష్ ఆలం ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం ఉదయం కొత్తపల్లి మండలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా కాజీపూర్ గ్రామ పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన 2 భారీ ఇసుక డంపులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు గుర్తించి, సీజ్ చేశారు. సీజ్ చేసిన ఈ రెండు డంపుల్లో మొత్తం 50 ట్రాక్టర్ల లోడుల ఇసుక ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. స్వాధీనం చేసుకున్న ఇసుక నిల్వలను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను అక్రమంగా తవ్వడం, నిల్వ చేయడం, రవాణా చేయడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణాపై జిల్లా వ్యాప్తంగా నిరంతర నిఘా కొనసాగుతుందని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై మైనింగ్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఖాకీల తనిఖీలు

మాదకద్రవ్యాల దుర్వినియోగం పై నివారణ చర్యలు



కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు భద్రతా చర్యలను చేపట్టారు. గురువారం రక్షణ చర్యల్లో భాగంగా నగరంలోని రద్దీ ప్రాంతాలలో పోలీసులు విస్తృతస్థాయిలో, పోలీసు జగిలాలతో తనిఖీలు, ప్రధాన కూడళ్ళలో వాహన తనిఖీలు నిర్వహించారు. శాంతి భద్రతల పరిరక్షణకు, నేరాలను అరికట్టడానికి, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువుల కదలి కలను గుర్తించడానికి ఈ తనిఖీలు ఉపయోగపడతాయని సీపీ తెలిపారు.ఈ భద్రతా చర్యలకు వాహనదారులు, ప్రజలు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా పోలీసు కంట్రోల్ రూమ్ మొబైల్ నంబర్ 8712670744 కు తెలియజేయాలని కోరారు.

కేజీబీవీలో విద్యుత్ షాక్‌తో కూలి మృతి

మానకొండూర్,ప్రభాతవార్త:



మండలంలోని శ్రీనివాస్ నగర్ గ్రామంలో ని కస్తూర్బా గాంధీ బాలికల,పాఠశాల కళాశాలలో పెద్దపల్లి శ్రీకాంత్ (30) అనే యువ కూలీ విద్యుత్ షాక్ కు గురై గురువారం మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ పట్టణంలోని అశోక్ నగర్ చెందిన పెద్దపెల్లి శ్రీకాంత్ శ్రీనివాస్ నగర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో నూతన భవన నిర్మాణ పనుల్లో భాగంగా కూలి పని చేస్తున్నాడు. భవనంపై ఇనుప రాడ్లను పైకి లేపగా భవనంపై ఉన్న 11 కెవి విద్యుత్ వైర్లకు ప్రమాదవశాత్తు తగిలి శ్రీకాంత్ అక్కడికక్కడే మృతి చెందాడు. భవన నిర్మాణ కాంట్రాక్టర్ నిరక్ష్యం వల్లే యువకుడైన కూలి శ్రీకాంత్ విద్యుత్ షాక్ తో మృతి చెందాడని స్థానికులు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. భవనిర్మాణం పనులకు ముందస్తుగా ఎలాంటి తగు చర్యలు తీసుకోకపోవడం వల్లనే కూలి మృతి చెందాడని మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు. శ్రీకాంత్ మృతి చెందిన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని చూసి న వారి రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి. మృతికి కారణమైన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి, మృతి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు మానకొండూరు సిఐ శ్రీలత తెలిపారు.

మానవ మనుగడకు మొక్కలే ఆధారం

-మొక్కల సంరక్షణ అందరి బాధ్యత - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



చందుర్తి / ప్రభాతవార్త మానవ మనుగడకు మొక్కలే ఆధారమని, మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాతావరణ కాలుష్యంతో మానవ మొనగాడ ప్రశ్నార్థకంగా మారుతున్న తరుణంలో మొక్కలు ప్రస్తుత తరుణంలో విరివిగా పెంచడమే ఆధారమని,ప్రతి ఒక్కరు మొక్కలను విరివిగా నాటి వాటిని సంరక్షించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు.గురువారం చందుర్తి మండలం సనుగుల గ్రామంలో శ్రీ గోవిందరాజుల స్వామి ఆలయ సన్నిధిలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన హరిత మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని పేర్కొన్నారు. చెట్లు,జంతువులను పర్యావరణాన్ని పరిరక్షించేందుకు పౌరులందరూ సహకరించాలన్నారు.మండల కేంద్రంలోని 176 సర్వే నెంబర్ లో గల భూమిలో ఎకో టూరిజం పార్క్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుమేరకు వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు, ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బొడిగె లావణ్య అనిల్, అడిషనల్ కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ,డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అంజలి, ఆర్డీవో కుమారి, తాసిల్దార్ భూపతి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొట్టే ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, నాయకులు చింతపంటి రామస్వామి, పులి సత్యం, కటకం మల్లేశం, దేవరాజు, గసికంటి ప్రభాకర్, ఎగోలపు శ్రీనివాస్, నాగరాజు, రామిని సాయి తదితరులు పాల్గొన్నారు.

కొలనూరులో పోచమ్మ బోనాలు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: కోనరావుపేట మండలం కొలనూరు గ్రామంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. గురువారం గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో కులస్తులు ప్రతి ఇంటి నుంచి అమ్మవారికి బోనం తీసి డబ్బు చప్పులతో ఘనంగా ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి మొక్కలు సమర్పించుకున్నారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కుల సంఘం నాయకులు సభ్యులు నాయకులు పాల్గొన్నారు.



ధర్మపురి వార్త



నృసింహలయాన్ని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నా

సినీ నటుడు సాయిధరమ్ తేజ్

ధర్మపురి,ప్రభాతవార్త:



శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని ప్రముఖ సినీ నటుడు సాయి ధరంతేజ్ అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని గురువారం ఆయన దర్శించుకున్నారు.ఈ సందర్భంగా దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు,వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామివారి శేషవస్త్రాన్ని ఆయనకు అందించారు.దేవస్థానం ఈవో శ్రీనివాస్ స్వామివారి చిత్రపటం తో పాటు ప్రసాదాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

యూరియా బుకింగ్ ఆప్ ప్రారంభం

బుగ్గారం ప్రభాతవార్త:

రైతులకు యూరియా ఎరువును సకాలంలో, పారదర్శకంగా అందించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ ప్రక్రియను ప్రారంభించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ విధానం ద్వారా రైతులు ముందస్తుగా యూరియాను బుక్ చేసుకుని తమకు కేటాయించిన కేంద్రాలలో సులభంగా కొనుగోలు చేసుకోవచ్చు.ప్రస్తుతం బుగ్గారం మండలంలో 1451 యూరియా సంచులు అందుబాటులో ఉన్నాయి. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన మేరకు యూరియా సరఫరా చేయడానికి వ్యవసాయ శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేయనుంది.యూరియా పంపిణీని రైతుల సాగు విస్తీర్ణానికి అనుగుణంగా దశలవారీగా నిర్వహించనున్నారు. ప్రతి విడత మధ్య 15 రోజుల వ్యవధి ఉంటుంది.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణానికి చెందిన కొనపర్తి పద్మ బుధవారం ప్రమాదవశాత్తు మృతిచెందగా, మృతురాలి కుటుంబాన్ని రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గురువారం పరామర్శించారు.ఇట్టి సంఘటన జరగడం బాధాకరమని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి బీమా చెక్కు బాండు అందజేత

చందుర్తి / ప్రభాతవార్త చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన దారం రాజు ఎనిమిది నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా మృతుడి భార్య మోనికకు పీఎంజెజెబీవై పథకం కింద రెండు లక్షల ఇన్స్ రెన్స్ బాండ్‌ను గురువారం కరీంనగర్ డిసిసిబి ఏజీఎం నర్సింహారెడ్డి చందుర్తి కేడీసీసీ బ్రాంచ్‌లో అందజేశారు, మరో రెండు లక్షలు పిఎంఎస్ బి వై కింద త్వరలో అందజేయడం జరుగుతుందని చందుర్తి బ్రాంచ్ మేనేజర్ అజయ్ కుమార్ తెలిపారు, ఈ సందర్భంగా ఏజీఎం నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఖాతాదారులు కేడీసీసీ బ్యాంకు సేవలను సద్వినియం చేసుకొని ముందుకు సాగాలన్నారు, ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ అజయ్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాల మెరుగుదలకు ప్రత్యేక దృష్టి సారించాలి

◗విద్యా శాఖ అధికారులు,మండల విద్యాశాఖ అదికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుతో పాటు విద్యా ప్రమాణాల మెరుగుదలకు లక్ష్యబద్ధంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారుల తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ విద్యాశాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన ఉపాధ్యాయులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత విద్యా సంవత్సరంలో పనిచేసిన విద్యా వాలంటీర్ల సేవలను ఈ విద్యా సంవత్సరంలోనూ కొనసాగిస్తామని తెలిపారు. అవసరమైతే స్థానికంగా విద్యా వాలంటీర్లను నియమించేందుకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఏ పాఠశాలలోనూ ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. ఉపాధ్యాయులందరూ ఎఫఆరఎస్ ద్వారా 100 శాతం హాజరు నమోదు చేయాలని, ప్రతి రోజు హాజరు వివరాలను పర్యవేక్షిస్తామని తెలిపారు. ఉపాధ్యాయుల సెలవుల మంజూరు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లో నిర్వహించాలని సూచించారు. బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను 10 శాతం పెంచాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 3 వేల మంది కొత్త విద్యార్థులను చేర్పించాలని, ప్రతి మండలానికి 300 మంది విద్యార్థుల చేర్పు లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కొత్తగా చేరిన విద్యార్థుల వివరాలను యూడైస్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలో 15 మంది కంటే తక్కువ విద్యార్థులు ఉన్న 120 పాఠశాలలు, సున్నా నమోదు ఉన్న 35 పాఠశాలలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. అలాగే మోడల్ స్కూళ్లలో కూడా విద్యార్థుల సంఖ్య తగ్గుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఈ పరిస్థితిని మార్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. తక్కువ నమోదు ఉన్న పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెరిగేలా క్షేత్రస్థాయిలో ఫలితాలు కనిపించే విధంగా పనిచేయాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థికి అభార్ నంబర్ జనరేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, యూడైస్ వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. విద్యార్థుల వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న సీట్లను పూర్తిగా భర్తీ చేయాలని, అర్హులైన ఏ విద్యార్థి ప్రవేశాన్ని తిరస్కరించవద్దని ఆదేశించారు. కేజీబీవీల్లో వాచ్‌మెన్, ఉపాధ్యాయులు, వంట మనుషుల ఖాళీలు ఉన్నట్లయితే వెంటనే నియామకాల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ఉన్నత తరగతుల విద్యార్థులకు నాణ్యమైన విద్యా, పోటీ పరీక్షల శిక్షణ అందించేందుకు వారానికి ఒకసారి అనఅకాడమీ, ఫిజిక్స్‌వాలా వంటి డిజిటల్ విద్యా వేదికల ద్వారా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన కంప్యూటర్ వ్యవస్థలు, ఇంటర్నెట్ సౌకర్యాలు, ఇతర వనరులను వచ్చే పది రోజుల్లో సిద్ధం చేయాలని, కార్యక్రమాల షెడ్యూల్‌ను క్రమబద్ధీకరించాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని, కాంప్లెక్స్ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ విద్యా ప్రమాణాల పెంపుపై దృష్టి పెట్టాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులే నివేదికల్లో ప్రతిబింబించాలని, తప్పుడు గణాంకాలకు తావు ఇవ్వొద్దని సూచించారు. తక్కువ ఫలితాలు సాధిస్తున్న పాఠశాలలపై ఈ విద్యా సంవత్సరంలో ప్రత్యేకంగా దృష్టి సారించాలని అన్నారు. ఏఎక్స్ఎల్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రతి శనివారం కాంప్లెక్స్ హెచఎంలు సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి సమీక్షల ద్వారా విద్యా ప్రమాణాల్లో గణనీయమైన మార్పు సాధించవచ్చని పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో పకడ్బందీగా టైమ్‌టేబుల్ రూపొందించి అమలు చేయాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల సమస్యలను అధికశాతం పరిష్కరించినందున వచ్చే 45 రోజులు ప్రాథమిక విద్యార్థుల అభ్యాస నైపుణ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జూలై నెల నుంచి అన్ని పాఠశాలలు పూర్తి స్థాయిలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని 48 ప్రీప్రైమరీ పాఠశాలలకు అవసరమైన నియామక ప్రక్రియ పూర్తయిందని, వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. చిన్నారులకు విద్య ఆనందదాయకంగా ఉండేలా బొమ్మలు, విద్యా సామగ్రి అందుబాటులో ఉంచాలని తెలిపారు. నాబార్డ్ నిధులతో చేపడుతున్న విద్యా మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు సేవలందిస్తున్న భవిత కేంద్రాలను మరింత బలోపేతం చేయాలని, ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసిన ఈ కేంద్రాల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రత్యేక అవసరాలు ఉన్న ప్రతి చిన్నారిని గుర్తించి భవిత కేంద్రాల్లో చేర్పించేందుకు కృషి చేయాలని, బడిబాట కార్యక్రమంలో కూడా ఈ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతి నెల విద్యాశాఖ పనితీరుపై సమగ్ర సమీక్ష నిర్వహిస్తామని, ఉన్నత పాఠశాలల్లో సిలబస్ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. విధులు సక్రమంగా నిర్వహించని ఉపాధ్యాయులపై, ముఖ్యంగా ఉన్నత పాఠశాలల్లో, చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సబ్జెక్టు ఫోరమ్‌లను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో , అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.ఎం. షేక్, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

హమ్మయ్య ఎట్టకేలకు షురూ....

◉నేటితో మొదలు కానున్న ఆపరేషన్లు

◉పబీసీ సెంటర్ సందర్శించిన కమిషనర్

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

కుక్కల జనన నియంత్రణ ఆపరేషన్లను ప్రారంభం చేసి, నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. నగర ప్రజల రక్షణ, ఆరోగ్య భద్రత నేపథ్యంలో గురువారం స్థానిక బొమ్మకల్ లోని నగరపాలక సంస్థ జంతు సంరక్షణ జనన నియంత్రణ కేంద్రాన్ని వెటర్నరీ, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ సందర్శించారు. ఆపరేషన్ థియేటర్ తో పాటు పోస్ట్, ప్రీ ఆపరేటీవ్ కెనల్స్ ను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి పరిశీలించారు. కెనల్స్ లో పట్టి ఉంచిన కుక్కల సంరక్షణ వివరాలను అడిగి తెలుసుకొని, తగిన ఆదేశాలు చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల రక్షణ, ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని నగరపాలక సంస్థ ఆద్వర్యంలో నగరంలోని కుక్కల జనన నియంత్రణ ఆపరేషన్లను ప్రారంభించామని తెలిపారు. భారత జంతు సంరక్షణ బోర్డు మార్గదర్శకాలు, నిబంధనలను అనుసరిస్తూ కుక్కలకు బర్త్ కంట్రోల్ ఆపరేషన్లు చేయడం జరుగుతుందని తెలిపారు. నగర వ్యాప్తంగా వీది కుక్కల సమస్యలపై ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను, వాటి ద్వారా జరిగే ప్రమాద తీవ్రతను ప్రాధాన్యత క్రమంలో తీసుకోవాలని అధికారులకు సూచించారు. నగరంలో నివాస ప్రాంతాల్లో కుక్కలను పట్టుకొని వాటికి నిబంధనల ప్రకారం బర్త్ కంట్రోల్ ఆపరేషన్లు, యాంటీ రేబిస్ వాక్సిన్లు వేయాలని ఆదేశించారు. శస్త్రచికిత్స అనంతరం పోస్ట్ ఆపరేటీవ్ కేర్ వార్డులలో 5 రోజులు సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. జనన నియంత్రణ కేంద్రంలో కుక్కల సంరక్షణ కోసం అదనంగా నిర్మించే 66 కెనల్స్ పనులను వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జనన నియంత్రణ కేంద్రానికి సంబంధించిన స్థల వివాదాలు లేకుండ ఉండేందుకు టౌన్ ప్లానింగ్, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో సర్వే చేపట్టి హద్దులను త్వరగా గుర్తించాలని సూచించారు. జనన నియంత్రణ కేంద్రం స్థల హద్దుల ప్రకారం ఇంజనీరింగ్ అధికారులు వెంటనే కంపౌండ్ వాల్ నిర్మాణం పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అధికారి దుర్గాప్రసాద్ రెడ్డి, డీసిపి బషిరొద్దిన్, ఇంజనీరింగ్ అధికారులు డాగ్ క్యాచర్ సిబ్బంది పాల్గొన్నారు.



తెలంగాణ గుర్తింపును కాపాడుతాం

-టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర గుర్తింపును తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) కాపాడుతుందని టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత తెలిపారు.. గురువారం కరీంనగర్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి,వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం కవిత మాట్లాడుతూ రాష్ట్ర కల్చర్ ను బీజేపీ పాడుచెయ్యాలని చూస్తుందన్నారు. ఎపి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన రాష్ట్రంలో ఉండకుండా హైదరాబాద్‌లోనే వారంలో మూడు రోజులు ఉంటున్నారని ఆరోపించారు..అంతేకాకుండా రాష్ట్రంపై విషం చిమ్ముతున్నారని తెలిపారు. టిఆర్ఎస్ తెలంగాణ ప్రజల పక్షాన నిలబడుతుందన్నారు..

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష

మ్షాతా శిశు ఆసుపత్రిలో పిల్లల ఓపీ విభాగం, కౌంటర్లను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఆసుపత్రిలో రద్దీ నివారణకు క్యూ విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు ఆదేశం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం పెద్దపల్లి పట్టణంలోని మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రిని, బండారికుంట ఎంపీపీ ఎస్ ప్రభుత్వ పాఠశాలను, అదే ప్రాంగణంలో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని నోటీస్ బోర్డు, ఓపీ కౌంటర్‌ను పరిశీలించి ఓపీ నమోదు ప్రక్రియను ధృవీకరించారు. ముఖ్యంగా పిల్లల ఓపీ విభాగంలో రద్దీ ఏర్పడకుండా క్యూ విధానంలో సేవలు అందేలా అవసరమైన నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల ఆసుపత్రిలో విధుల్లో చేరిన నూతన వైద్యులు జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థుల సంఖ్యపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న కొత్త సౌకర్యాలు, మెరుగైన విద్యా వాతావరణంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి అదనపు ప్రవేశాలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రంలో గుడ్లు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సరుకులు స్వీకరించే దశలోనే నాణ్యతను తనిఖీ చేయాలని, నిల్వలను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్వహించాలని సూచించారు. ప్రతి చిన్నారి ఎదుగుదలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, గర్భిణుల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీహెచఎస్ డాక్టర్ శ్రీధర్, ఆరఎంఒ డాక్టర్ విజయ్, ఇతర వైద్య సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

దీక్ష పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల పట్టణంలో హౌసింగ్ బోర్డు మహాత్మా జ్యోతి బా పార్కు దగ్గర దీక్ష మాంటేసూరి స్కూల్ ప్రారంభోత్స వ కార్యక్రమం సందర్భంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి యాజమాన్యానికి,విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .వెంట నాయకులు సమిండ్ల శ్రీనివాస్,ఆరుముల్ల పవన్,జంబర్తి రాజ్ కుమార్,రామకృష్ణ రెడ్డి,శ్రీకాంత్,ధర్మేందర్,స్కూల్ యాజమాన్యం వెంకట రమణ రావు సుదర్శన్ రెడ్డి శ్రీకాంత్ రావు ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆధునిక బస్ స్టాప్ ఉపయోగంలోకి తీసుకురావాలి

మంథని ప్రభాతవార్త :



నిరుపయోగంగా పక్కకు పడినటువంటి ఆధునిక బస్ స్టాప్ ను వెంటనే అధికారులు స్పందించి వేరే చోటుకు మార్చాలని వినియోగంలోకి తీసుకురావాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పిల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం దాదాపు మూడు లక్షల వ్యయంతో నిర్మించినటువంటి ఆధునిక బస్ స్టాప్ పట్టణంలోని పాత పెట్రోల్ బంక్ చౌరస్తా వద్ద రోడ్డు పక్కన పడేసి నిరుపయోగంగా ఉందని, సంబంధిత అధికారులు స్పందించి వెంటనే దానిని ఉపయోగంలోకి తేవాలని ఆయన కోరారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కమీషనర్ ప్రజా అవసరమైనటువంటి బస్టాప్ లను వినియోగంలోకి తేవాలని ఆయన తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం లోనిరత్నాపూర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయుటకు నూతనంగా అదనంగా 5 ఎం వి ఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయబడినది. ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను విద్యుత్ వ్యవస్థకు అనుసంధానం చేయుటకు అవసరమైన సాంకేతిక పనులు నిర్వహించనున్నందున, శుక్రవారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పన్నూర్ మరియు రత్నాపూర్ గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని, ఏఈ కొరండ్ల మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించి, తమ అవసరాలకు అనుగుణంగా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవలసిందిగా కోరడమైనది. పనులు పూర్తికాగానే విద్యుత్ సరఫరా పునరుద్ధరించడం జరుగునని ఆయన పేర్కొన్నారు.

గీత కార్మికుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన గీత కార్మికుడు కెక్కర్ల సాయిబాబా ఇటీవల తాటి చెట్టుపై నుండి ప్రమాదవశాత్తు పడి తీవ్రంగా గాయపడగా ఆసుపత్రిలో శస్త్ర చికిత్స జరిగిన అనంతరం స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.విషయం తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గురువారం బేగంపేటలోని సాయిబాబా నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు శంకేసి రవీందర్, మేదరబోయిన కుమార్ యాదవ్, బుర్ర శంకర్, కాపరబోయిన భాస్కర్, తగరం శంకర్ లాల్, దామెర శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

అనారోగ్య బాధితుడిని పరామర్శించిన మాజీ సర్పంచ్

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం పన్నూరు గ్రామంలో గల శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం లో గత కొన్ని సంవత్సరాల నుండి సేవ చేస్తున్న గుడి సేవకుడు ధర్మల భూమయ్య గత కొంత కాలం నుండి కిడ్నీ డయాలసిస్ సమస్య తో బాధపడుతూ అనారోగ్య బారినపడగా గురువారం పన్నూర్ మాజీ సర్పంచ్ అల్లం పద్మ తిరుపతి రత్నాపూర్ లోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకునీ కొంత ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



నేడు పెద్దపల్లి నియోజకవర్గంలో కల్వకుంట్ల కవిత విస్తృత పర్యటన

జెండా పండుగ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని

సలేంద్ర కొమరయ్య యాదవ్ పిలుపు

మంథని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఘన స్వాగతం పలికేందుకు

భారీగా పార్టీ శ్రేణులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ రక్షణ సేన (టీఆరఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెద్దపల్లి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించనున్నారు. ఈ పర్యటనను విజయవంతం చేసేందుకు టీఆరఎస్ శ్రేణులు, తెలంగాణ ఉద్యమకారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పార్టీ జిల్లా ఇంఛార్జీ సలేంద్ర కొమరయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన పర్యటన వివరాలను వెల్లడించారు. ఉదయం 10 గంటలకు మంథని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద కవితకు పార్టీ కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలుకుతారని పేర్కొన్నారు. అనంతరం కవిత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తారని తెలిపారు. స్థానిక వ్యాపారులను ప్రోత్సహించే ఉద్దేశంతో మిలాన్ స్వీట్ హౌస్‌ను సందర్శించి స్వీట్లు కొనుగోలు చేయడంతో పాటు వ్యాపారులతో మమేకమవుతారని వివరించారు. ఆ తర్వాత జెండా చౌరస్తాలో టీఆరఎస్ జెండాను ఆవిష్కరించి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ ప్రసంగిస్తారని చెప్పారు. అక్కడి నుంచి పెద్దకాల్వ బస్టాండ్ చౌరస్తాకు చేరుకుని మరోసారి పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం ధూళికట్టకు బయలుదేరుతారని స్పష్టం చేశారు. తెలంగాణ ఆత్మగౌరవం, రాష్ట్ర హక్కుల పరిరక్షణ లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు.

నేత్రదాత దాసరి లింగయ్య సంస్మరణ సభ



ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో నేత్రదాత దాసరి లింగయ్య సంస్మరణ సభను వారి కుటుంబ సభ్యులు మరియు. మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ సదాశయ ఫౌండేషన్ కార్యదర్శి మేరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించి వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించడం జరిగింది. కుటుంబ సభ్యులు భార్య రాధక్క కూతురు రాజేశ్వరి మనుమడు అనిల్ సాహితి. మనవరాలు అనూష నరేష్ లకు సదాశయ ఫౌండేషన్ జ్ఞాపికను. ఆకుల మహేందర్ చేతుల మీదుగా అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేరుగు సారంగం బాలసాని సంతోష్ .క్యాతం. మల్లేశం. బొల్లం శంకర్ పాల్గొన్నారు.

మాజీమంత్రి రాజేశం గౌడ్ పరామర్శించిన గౌడ సంఘం నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర తొలి ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ మాజీ సీనియర్ మంత్రి గోడిశెల రాజేశం గౌడ్‌ను బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,పెద్దపల్లి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు బోల్గం రవీందర్ గౌడ్, రెక్నెక్షన్ సొల్యూషన్స్ చైర్మన్ మణికంఠ గౌడ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల మోకాలి మార్పిడి శస్త్రచికిత్స చేయించుకుని హైదరాబాద్‌లోని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న రాజేశం గౌడ్‌ను వారు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని,శస్త్రచికిత్స అనంతరం రికవరీ అవుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. సీనియర్ నాయకులుగా రాజేశం గౌడ్ సేవలు రాష్ట్రానికి ఎంతో అవసరమని,ఆయన త్వరగతిన సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని మళ్లీ ప్రజాక్షేత్రంలో చురుకైన పాత్ర పోషించాలని వారు ఆకాంక్షించారు.అనంతరం రాజేశం గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.తమపై ఉన్న ఆప్యాయతాభిమానాలతో నివాసానికి వచ్చి పరామర్శించిన బోల్గం రవీందర్ గౌడ్,మణికంఠ గౌడ్‌లకు మాజీ మంత్రి రాజేశం గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ ముందస్తు అరెస్ట్

ఓదెల,ప్రభాతవార్త:



బీఆర్ఎస్వీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడికి పిలుపునివ్వగా గురువారం తెల్లవారు జామున పోత్కపల్లి పోలీసులు బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ ను ముందస్తు అరెస్ట్ చేశారు ఈ సందర్భంగా మ్యాదగోని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం ముట్టడి నేపథ్యంలో ఉదయం అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు ... ఎవరైనా స్వేచ్ఛగా తమ నిరసనలు తెలుపవచ్చు అన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలు, మాటల వరకే పరిమితం అయ్యాయని ఇలాంటి అక్రమ అరెస్టుల ద్వారా ప్రజా వ్యతిరేకతల నుండి ప్రభుత్వం తప్పించుకోలేదని విద్యార్థి విభాగం నుండి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నమన్నారు అక్రమ అరెస్టుల ద్వారా ప్రభుత్వాన్ని ఎన్నో రోజులు నడపలేరు కావున ప్రభుత్వం ఇకనైనా మేల్కొని విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేసి 6 గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేసారు ప్రభుత్వం పోలీస్ శాఖలో కానిస్టేబుల్ ఉద్యోగాలు 20000 ఖాళీలు ఉన్నాయని డిజిపి చెప్పారని ముఖ్యమంత్రి కేవలం 5000 ఉద్యోగాలు భర్తీ చేస్తామని నోటిఫికేషన్ ఇవ్వడన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం వెంటనే 20వేల ఉద్యోగాలు వేసి తెలంగాణలోని నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల తెలంగాణవ్యాప్తంగా విద్యార్థులం,యువకులం కాంగ్రెస్ పార్టీని ఎక్కడికక్కడ నిలదీస్తూనే ఉంటామని హెచ్చరించారు

జూన్ 20 నుంచి యూరియా బుకింగ్ యాప్ ప్రారంభం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

వానాకాలం 2026 సీజన్‌కు సంబంధించి రైతులకు యూరియా సరఫరాను మరింత పారదర్శకంగా, సులభతరంగా అందించేందుకు జూన్ 20వ తేదీ నుంచి జిల్లాలో యూరియా బుకింగ్ యాప్‌ను అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 20 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఇవి సుమారు 4 లక్షల 40 వేల బస్తాలకు సమానమని ఆయన పేర్కొన్నారు. రైతులు యూరియా కొరతపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రైతులు ఒకేసారి ముందస్తుగా యూరియా కొనుగోలు చేయకుండా, అవసరమైన సమయంలో మాత్రమే యాప్ ద్వారా బుక్ చేసుకొని తమకు నచ్చిన ఎరువుల దుకాణంలో యూరియా పొందవచ్చని తెలిపారు. ఒకసారి యూరియా పొందిన రైతు తిరిగి అవసరమైతే 15 రోజుల అనంతరం మాత్రమే పొందగలడని పేర్కొన్నారు. యాప్ ద్వారా బుక్ చేసిన యూరియా బస్తాలను సంబంధిత రైతు మాత్రమే పొందగలడని, తద్వారా జిల్లాలోని ప్రతి రైతుకు సమానంగా యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. కావున రైతులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా, ముందస్తు కొనుగోళ్లకు వెళ్లకుండా అవసరమైన సమయంలో మాత్రమే యూరియాను బుక్ చేసుకొని ప్రశాంతంగా పొందాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో సూచించారు.

జగిత్యాల రూరల్ బీజేపీ ఆధ్వర్యంలో అధికారులకుసత్కారం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:జగిత్యాల మండలం రూరల్ భారతీయ జనతా పార్టీ కార్యవర్గ ఆధ్వర్యంలో గురువారం స్థానిక రెవెన్యూ అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.ఇటీవల గిర్దవర్ స్థాయి నుండి నాయబ్ తహసిల్దార్‌గా పదోన్నతి పొందిన భూమయ్యను,అదేవిధంగా జగిత్యాల రూరల్ తహసిల్దార్ హకీమ్‌ను బీజేపీ నాయకులు ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.మండల పరిధిలోని ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా అందించాలని ఈ సందర్భంగా వారు అధికారులను కోరారు.అనంతరం అధికారులను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ బీజేపీ మండల కమిటీ ప్రతినిధులు పూదరి శ్రీనివాస్,మెల్ల దామోదర్,చేను శ్రీకాంత్, గోస్కుల గంగాధర్,గడ్డి తిరుపతి,కచ్చు మునింధర్,బత్తిని తిరుపతి,బోగా నరేష్, ఎగోలపు సంతోష్,కొక్కుల గణేష్,నేరెళ్ల శివకాంత్,బుస కిషోర్ పాల్గొన్నారు.



దీక్షా మాంటిస్సోరి స్కూల్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల పట్టణంలోని హౌసింగ్ బోర్డు యందు దీక్షా మాంటిస్సోరి స్కూల్ ను మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి సమిండ్ల వాణి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ చిన్నారుల విద్యాభివృద్ధికి నాణ్యమైన విద్యతో పాటు విలువలతో కూడిన బోధన అందించడం ఎంతో ముఖ్యమని అన్నారు. బాల్యంలోనే విద్యార్థుల్లో సృజనాత్మకత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే విద్యా విధానాలు అవసరమని పేర్కొన్నారు.ప్రతి విద్యార్థి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో మాంటిస్సోరి విద్యా విధానం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. విద్యార్థులను సమాజానికి ఉపయోగపడే బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దడంలో విద్యాసంస్థలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్స్ తోపరపు లావణ్య రజనీకాంత్, జుంబర్తి గంగలక్ష్మి మ్మ రాజ్ కుమార్,డాక్టర్ శైలేందర్ రెడ్డి, స్కూల్ యాజమాన్యం పి. వెంకటరమణ, కె. సుదర్శన్ రెడ్డి, జి. శ్రీకాంత్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో జగిత్యాల పట్టణం సుభిక్షంగా ఉండాలి

- చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల పట్టణంలోని 33వ వార్డులో నిర్వహించిన శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవములో భాగముగా బోనం ఎత్తుకున్నారు.తదుపరి పెద్దమ్మ తల్లి దేవాలయం యందు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని జగిత్యాల పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. పెద్దమ్మ తల్లి కటాక్షంతో పట్టణం అభివృద్ధి చెందుతూ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పంబాల సుజాత రాము, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బాధితునికి రెండు లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ వానినగర్ కి చెందిన రాపర్తి సత్యనారాయణ జీర్ణ వ్యవస్థ సంబంధిత సమస్య తో అనారోగ్యం తో బాధపడుతూ చికిత్స చేసుకొనే ఆర్థిక స్తోమత లేక బాధపడుతూ ఉండగా స్థానిక నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ దృష్టికి విషయాన్ని తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధి ద్వారా 2 లక్షల రూపాయలు ఎల్ ఓ సి మంజూరు చేయించి నిమ్స్ ఆసుపత్రిలో సత్యనారాయణ కుటుంబ సభ్యులకు అందజేశారు.వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.వెంట నరేందర్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బీమా చెక్కు బాండు అందజేత

చందుర్తి / ప్రభాతవార్త



చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన దారం రాజు ఎనిమిది నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా మృతుడి భార్య మోనికకు పీఎంజెజెబీవై పథకం కింద రెండు లక్షల ఇన్స్ రెన్స్ బాండ్ ను గురువారం కరీంనగర్ డిసిసిబి ఏజీఎం నర్సింహారెడ్డి చందుర్తి కేడీసీసీ బ్రాంచ్ లో అందజేశారు, మరో రెండు లక్షలు పిఎంఎస్ బి వై కింద త్వరలో అందజేయడం జరుగుతుందని చందుర్తి బ్రాంచ్ మేనేజర్ అజయ్ కుమార్ తెలిపారు, ఈ సందర్భంగా ఏజీఎం నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఖాతాదారులు కేడీసీసీ బ్యాంకు సేవలను సద్వినియం చేసుకొని ముందుకు సాగాలన్నారు, ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ అజయ్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలి

21న మానుకోటలో ఉద్యమకారుల ఆత్మీయ సదస్సు

గూడూరు, జూన్ 18, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర సాధన మలి ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణా ఉద్యమకారులకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని నాటి టిజెఎసి జిల్లా అధ్యక్షుడు దోలి సత్యనారాయణ కోరారు. గూడూరులో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని క్రియాశీలకంగా పని చేసి పోలీసు కేసులు, జైళ్ల పాలై ఉద్యమకారులు ఎన్నో రకాల ఇబ్బందులకు గురయ్యారన్నారు. ఉద్యమకారులకు గుర్తింపునిచ్చే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏర్పాటు చేసిన కమిటీని తాము స్వాగతిస్తున్నామన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ మెనిఫెస్టోలో ప్రకటించిన విధంగా తెలంగాణ ఉద్యమకారులను అన్ని విధాల ఆదుకోవాలన్నారు. ఈనెల 21న మహబూబాబాద్‌లోని ఆర్టీ గార్డెన్‌లో జిల్లా స్థాయి తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సదస్సుకు తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధ్యయన కమిటీ సభ్యులు, ఎమ్మెల్సీలు కోదండరాం, అద్దంకి దయాకర్‌లు ఈ సదస్సుకు హాజరవుతున్నారని, జిల్లాలోని ఉద్యమకారులంతా తరలివచ్చి సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టిపిటిఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి మైస శ్రీనివాసులు, సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పార్నంది రామయ్య, గూడూరు మండల టిజెఎసి కన్వీనర్ డాక్టర్ అంబరీష, కోఆర్డినేటర్ యాకాంబ్రం, కట్ల విష్ణు, బానోతు రవికుమార్, బుచ్చిరాములు, రాసాల శ్రీనివాస్, కిరణ్ పాల్గొన్నారు.

ఆర్ట్స్‌కళాశాల సెమిస్టర్ ఫలితాలు విడుదల

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 18 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ, బీఏ ఆనర్స్, బ్యాచిలర్ ఆఫ్ వొకేషనల్ కోర్సులకు సంబంధించిన 4వ, 6వ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను గురువారం కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాపరెడ్డి విడుదల చేశారు. 6వ సెమిస్టర్‌లో మొత్తం 680మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 663మంది పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 398మంది ఉత్తీర్ణులై 60.03ఉత్తీర్ణత నమోదైంది. 4వ సెమిస్టర్‌లో 1050మంది దరఖాస్తు చేసుకోగా, 1030మంది పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 573మంది ఉత్తీర్ణులై 55.63ఉత్తీర్ణత సాధించినట్లు వైస్ ఛాన్సలర్ తెలిపారు. 6వ సెమిస్టర్ ఫలితాల్లో బీఏ విభాగంలో 204 మంది పరీక్ష రాయగా 127మంది (62.25శాతం), బీకాం విభాగంలో 176మందిలో 96మంది (54.54శాతం), బీఎస్సీ విభాగంలో 259 మందిలో 159 మంది (61.38శాతం), బీఏ ఆనర్స్‌లో 21మందిలో 13మంది (61.90శాతం) ఉత్తీర్ణులయ్యారు. బ్యాచిలర్ ఆఫ్ వొకేషనల్ కోర్సులో పరీక్షకు హాజరైన ముగ్గురు విద్యార్థులు ముగ్గురూ ఉత్తీర్ణులై 100 ఫలితాన్ని నమోదు చేశారు. 4వ సెమిస్టర్‌లో బీఏ విభాగంలో 385మంది పరీక్షలకు హాజరుకాగా 252 మంది (70.64శాతం), బీకాం విభాగంలో 213 మందిలో 99 మంది (46.47శాతం), బీఎస్సీ విభాగంలో 392 మందిలో 189 మంది (48.21శాతం), బీఏ ఆనర్స్‌లో 14 మందిలో 6మంది (42.85శాతం) ఉత్తీర్ణులయ్యారు. బ్యాచిలర్ ఆఫ్ వొకేషనల్ కోర్సులో పరీక్షకు హాజరైన ఒక్క విద్యార్థి ఉత్తీర్ణుడై 100శాతం ఫలితాన్ని సాధించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ ప్రొఫెసర్ వెంకటరామిరెడ్డి, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య ఎస్. సత్యనారాయణ, డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ అనిల్‌కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీలత, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి, సుదీర్, విభాగాధిపతులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన సర్పంచ్

గూడూరు, జూన్ 18, ప్రభాతవార్త

మండలంలోని తీగలవేణి గ్రామంలో ఆంగోత్ కాంతి,సేవ్యా దంపుతులు నిర్మించుకున్న ఇందిరమ్మ గృహాన్ని ఆ గ్రామ సర్పంచ్ దారావత్ రాజు గురువారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. లబ్ధిదారులు సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటంతో నూతన ఇందిరమ్మ గృహంలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను సిఎం రేవంత్‌రెడ్డి విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వేం పుల్లారెడ్డి, ఉపసర్పంచ్ శోభ, వార్డు మెంబర్ రమ, లక్ష్మి, చక్రు, బోడియా, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

భర్తను హత్యచేసిన భార్య అరెస్టు

గూడూరు, జూన్ 18, ప్రభాతవార్త

మండలంలోని తేజావత్‌రాంసింగ్‌తండా శివారు సోమ్లాతండాలో గురువారం తెల్లవారుజామున తన భర్తను దారుణంగా హతమార్చిన బోడ విజయను అదే రోజు అరెస్టు చేసినట్లు గూడూరు సిఐ వి వినయ్‌కుమార్ తెలిపారు. ఈమేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారం రాత్రి ఆయన సదరు వివరాలను వెల్లడించారు. భార్యభర్తల మధ్య ఘర్షణ నేపథ్యంలో ఆగ్రహానికి గురైన విజయ గురువారం తెల్లవారుజామున తన భర్తను ఇనుప్రాయితో తలపై మోదడంతో తీవ్రంగా గాయపడిన భర్త లాలు అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్న క్రమంలో నమ్మదగిన సమాచారం మేరకు నిందితురాలు విజయను గుండెంగ గ్రామంలో అదేరోజు సాయంత్రం అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు. నిందితురాలి నుండి ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో గూడూరు, గంగారం ఎస్ఐలు గిరిధర్‌రెడ్డి, కోటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

గొర్రెల కాపరి వడదెబ్బతో మృతి

గూడూరు, జూన్ 18, ప్రభాతవార్త

మండలంలోని మచ్చర్ల గ్రామానికి చెందిన గొర్రెల కాపరి బంగారి సురేందర్ (30) గురువారం వడదెబ్బకు గురై మృతి చెందాడు. మూడు రోజులుగా ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో రోజు లాగే గురువారం రోజు గొర్రెలు మేపేందుకు అటవీ ప్రాంతానికి వెళ్లిన సురేందర్ ఎండ దెబ్బకు అస్వస్థతకు గురై మృతి చెందినట్లు గ్రామస్తులు సమాచారమిచ్చారని ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు.

పాత ఉప్పల్‌లో మూతపడిన పాఠశాలకు మళ్లీ జీవం

II మంది విద్యార్థులతో తరగతులు పునఃప్రారంభం

కమలాపూర్: ప్రభాత వార్త.

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం పాత ఉప్పల్ గ్రామంలో 202223 విద్యా సంవత్సరంలో మూతపడిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల తిరిగి ప్రారంభమైంది.స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, గ్రామస్తుల సమష్టి కృషితో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు 11 మంది విద్యార్థులతో పాఠశాలను పునఃప్రారంభించారు. పునఃప్రారంభోత్సవ



కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కె. శ్రీధర్, సర్పంచ్ ర్యాకం శ్రీనివాస్, ఉప సర్పంచ్ బూర్గుల నాగరాజు, వార్డు మెంబర్ అంబరకొండ శ్రీనివాస్, సీఆర్పీ సుభాష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీధర్, సర్పంచ్ శ్రీనివాస్ విద్యార్థులకు ప్రభుత్వ ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎంఈఓ కె. శ్రీధర్, గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధి జరగాలంటే పాఠశాలలు కొనసాగడం తప్పనిసరి అన్నారు. ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య అందాలంటే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు.పాఠశాల పునఃప్రారంభానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సంకల్పించారు.పాఠశాల మళ్లీ ప్రారంభం కావడంతో పిల్లలు దూరం వెళ్లకుండా ఊరిలోనే చదువుకునే అవకాశం లభించడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



మెండె కొమురయ్య స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను గురువారం దేవక్కపల్లిలో ప్రారంభించారు. మొదటి మ్యాచ్ జీకేపీ లెవెన్, రైసింగ్ రెబెల్స్ మధ్య జరిగింది. జీకేపీ లెవెన్ విజయం సాధించింది. టోర్నీ విజేతకు రూ.పది వేలు, రన్నరప్ జట్టుకు రూ. 5వేలు అందజేస్తామని మెండె కొమురయ్య తనయుడు సంతోష్ తెలిపారు.

ఆగ్రోస్ విత్తన దుకాణాల తనిఖీలు

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలంలోని ఆగ్రోస్ విత్తన దుకాణములను సీఐ రమేష్, ఎస్సై పృథ్వీదర్ గౌడ్, వ్యవసాయ అధికారి పున్నం చందర్ రెడ్డితో కలిసి గురువారం రోజున ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది.వ్యవసాయ కమిషనర్, జిల్లా కలెక్టర్ సూచన మేరకు విత్తనాల దుకాణం తనిఖీ చేయడం జరిగిందని వ్యవసాయ అధికారి తెలిపారు. వీరు మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలను రైతులకు అందజేయాలని, ప్రతి రైతుకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని, స్టాక్ రిజిస్టర్ సక్రమంగా నిర్వహించాలని పేర్కొన్నారు. అలాగే అధిక ధరలకు విక్రయించవద్దని యూరియా, ఇతర డియేపీ కాంప్లెక్స్ ఎరువులు ఇతర అవసరాల పేరుతో మళ్లించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించడం జరిగింది.వచ్చే వర్షా కాలము 2026 సీజన్లో రైతులు ఎవరు అధైర్యపడవద్దని సూచించారు. రైతులకు కావలసి ఎరువులు యూరియా డిఏపి ఇతర ఎరువులు అందుబాటులో ఉన్నాయనిమండల వ్యవసాయ అధికారి తెలిపారు.



సర్కారు బడిలో విద్యా ఆరంభ సంవత్సర సంబరాలు

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం సుందరగిరి ప్రాథమిక పాఠశాలలో గురువారం రోజున జరిగిన కార్యక్రమంలో ఖివెల్కమింగ్ డేఖి లో భాగంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం, పుస్తకాల పంపిణీ చేశారు.స్థానిక సుందరగిరి ప్రాథమిక పాఠశాలలో నూతన విద్యా సంవత్సరాన్ని



పురస్కరించుకొని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గోనె శివరామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొత్తగా పాఠశాలలో చేరిన చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించి, విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగ రమణారెడ్డి, స్థానిక సర్పంచ్ జంగ శిరీష హాజరయ్యారు. వారితో పాటు మండల విద్యాధికారి జయప్రద, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం పావని హాజరై మాట్లాడుతూ అక్షర లోకంలోకి అడుగుపెట్టిన చిన్నారులు, పాఠశాలలో కొత్తగా చేరిన చిన్నారుల చేత అతిథులు శాస్త్రోయుక్తంగా సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం విద్యార్థులకు నూతన పాఠ్యపుస్తకాలను అందజేశారు."ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పాఠశాల విద్యా కమిటీచైర్మన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలంలో మలి దశ తెలంగాణ ఉద్యమకారులను పారదర్శకంగా గుర్తించాలని, ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ఉద్యమం చేసిన వారిని గుర్తించేలా నివేదిక తయారు చేసి నియోజకవర్గం



జేఏసీ కి పంపించడం జరుగుతుందని చిగురుమామిడి మండల జేఏసీ చైర్మన్ సింగిరెడ్డి మోహన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో జేఏసీ చైర్మన్ స్వగృహంలో గురువారం రోజున నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు అనే అంశంపై ఉద్యమకారుల సమక్షంలో చర్చలు జరిపి అసలైన ఉద్యమకారులను గుర్తించే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఉద్యమ నాయకులు పన్యాల భూపతిరెడ్డి మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఎంతో కష్టనష్టాలకు ఓర్చి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు ప్రభుత్వం సరైన గుర్తింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. మండలంలో తెలంగాణ ఉద్యమ సమయంలో క్రియాశీలకంగా పాల్గొన్న నాయకులకు సరైన గుర్తింపును ఇవ్వాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఉద్యమ నాయకులు చీకోటి రమణయ్య, కానుగంటి భూంరెడ్డి, రామోజు కృష్ణమాచారి, రాజేశ్వర్ రెడ్డి, ఎండీ సర్వర్ పాష, పత్తేం రమేష్, మామిడి అంజయ్య, గూడెం లక్ష్మి, పన్యాల భూపతిరెడ్డి, కక్కెర్ల కనుకయ్య, తాళ్లపల్లి సంపత్, నిలిగొండ

విద్యుత్ అధికారుల ప్రజా బాట

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

గురువారం హుజురాబాద్ మండలం ధర్మరాజు పల్లి గ్రామంలో విద్యుత్ అధికారులు ప్రజాబాట కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ట్రాన్స్ కో డిఈ ఉపేందర్ మాట్లాడుతూ వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విద్యుత్ ప్రమాదాల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందాల శ్రీలత, ట్రాన్స్ కో రూరల్ ఏఈ ఏ. సతీష్

దేశంలోనే ఉత్తమ రైతు సహకార సంఘంగా ధర్మరాజుపల్లి

-- ఘనంగా రజతోత్సవ మహాసభ

-- 25 ఏళ్ల ప్రగతి లోగో, ప్రత్యేక పుస్తకం ఆవిష్కరణ

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలంలోని ధర్మరాజుపల్లి గ్రామానికి చెందిన ధర్మరాజుపల్లి ధాన్య విత్తన రైతు పరస్పర సహాయ, సహకార పరపతి సంఘం రజతోత్సవ వేడుకల మహాసభ గురువారం గ్రామంలో అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగింది. కేడీసీసీ మాజీ అధ్యక్షులు కొండూరి రవీందర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభకు ముఖ్య అతిథులు, జిల్లా అధికారులు, సహకార రంగ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంస్థ యొక్క 25 సంవత్సరాల ప్రస్థానాన్ని చాటిచెప్పే ప్రత్యేక రజతోత్సవ లోగో (విగ్రహాన్ని), ప్రత్యేక స్మరణిక పుస్తకాన్ని అతిథులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొండూరి రవీందర్ రావు, ఇతర వక్తలు మాట్లాడుతూ.... 1999వ సంవత్సరంలో కేవలం 150 మంది రైతులతో అతి సాధారణంగా ప్రారంభమైన ఈ సంఘం, నేడు దినదిన ప్రవర్ధమానమై పాతికేళ్ల పూర్తి చేసుకోవడం అభినందనీయమన్నారు. ఇరవై ఐదేళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో ఒడిదొడుకులను తట్టుకుని, కేవలం తెలంగాణలోనే కాకుండా దేశంలోనే ఉత్తమ రైతు సహకార సంఘంగా గుర్తింపు తెచ్చుకోవడం ఈ ప్రాంతానికే గర్వకారణమని కొనియాడారు. వరంగల్ సహా వికాస సంస్థ అందించిన అండదండలు, ప్రసిద్ధ ముల్కనూరు గ్రామీణ బ్యాంకు ఇచ్చిన అమూల్యమైన సూచనలు, మార్గదర్శకత్వమే ఈ విజయానికి పునాది అని వారు గుర్తుచేశారు. లాభాపేక్ష లేకుండా కేవలం రైతుల శ్రేయస్సే పరమావధిగా పని చేయడం వల్లే ఈ అద్భుత సాధ్యమైందని స్పష్టం చేశారు. రైతులే పాలకులుగా, రైతులే యజమానులుగా సాగుతున్న ఈ సంస్థ, దళారీల వ్యవస్థను నిర్మూలించడంలో వంద శాతం విజయం సాధించిందని, ప్రస్తుతం సంఘం ఆధ్వర్యంలో మూడు అత్యాధునిక గోదాములను నిర్మించి, రైతుల నుంచి విత్తనాలను నేరుగా మద్దతు ధరకే కొనుగోలు చేస్తున్నారు. ఇక్కడ ప్రాసెస్ చేసిన నాణ్యమైన విత్తనాలను డీలర్ల నెట్‌వర్క్ ద్వారా తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటకకు సరఫరా చేస్తుండటం విశేషం అని అన్నారు. తెలంగాణలో కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్, ఖమ్మం, నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాలు, ఆంధ్రప్రదేశ్‌లో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, విజయనగరం, అనంతపూర్ జిల్లాలు,

కర్ణాటక రాష్ట్రంలోని పలు ప్రముఖ వ్యవసాయ ప్రాంతాలు, ఒకే ఒక్క చిన్న గ్రామంలో, రైతుల మేలు కోసం పుట్టిన ఈ సంస్థ నేడు మూడు రాష్ట్రాల రైతులకు నమ్మకమైన విత్తనాలను అందిస్తోందంటే.. దీని వెనుక ప్రతి ఒక్క రైతు శ్రమ, పాలకుల పారదర్శకత, నిరంతర కృషి దాగి ఉన్నాయని వక్తలు శ్లాఘించారు. ఈ రజతోత్సవ ఉత్సవాల్లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ముల్కనూరు కోఆపరేటివ్ సంఘ అధ్యక్షులు (మాజీ ఎమ్మెల్యే) అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా సహకార అధికారి ఎస్. రామానుజాచార్య పాల్గొని సంఘం సేవలను కొనియాడారు. సభలో సునీత, కేడీసీసీ ఉపాధ్యక్షులు పింగిలి రమేష్, జనరల్ మేనేజర్ వి.ఎస్. రాజు, ధర్మరాజుపల్లి సంఘ అధ్యక్షులు బొనగాని శ్రీనివాస్ గౌడ్, సెంట్రల్ మేనేజర్ మూగల రమణారెడ్డి, సహా వికాస అధ్యక్షురాలు కాసర్ల జయప్రద, ఏవో భూమిరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు ఎడవల్లి కొండల్ రెడ్డి, శ్యాం సుందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అనిల్, తిరుపతితో పాటు వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజాప్రతినిధులు, సహకార రంగ ముఖ్య నేతలు, వందలాది మంది మహిళా, పురుష రైతులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



కుమార్, ఉద్యోగులు, రైతులు పాల్గొన్నారు.

